# జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక

జనం రిపోర్టర్ జనం శ్రేయస్సే మా బాధ్యత



విలేకరులు కావలెను

జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక

ప్రజా శ్రేయస్సే ధ్యేయంగా నడపబడుతున్న జనం రిపోర్టర్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు ఆంధ్ర మరియు తెలంగాణ రాష్ట్రాల్లో జిల్లాల వారిగా రిపోర్టర్లు కావలెను. అంకిత భావంతో పనిచేసేందుకు ఆసక్తి గలవారు

సంప్రదించండి: 9398 15 6948



సంపుటి : 01 సంచిక : 329, ఎడిటర్: మార్పు సాయి కుమార్ పేజీలు : 08, వెల రూ. 5రూ/ బుధవారం -02 - ఏప్రిల్ - 2025

Published From, Guntur : Circulatedat,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna,Kurnool ,Srikakulam, Prakasam, Nellore, Chittoor,, Kadapa, Anantapuram, Hyderabad


## గుజరాత్ లో విషాదం...
## బాణసంచా కర్మాగారంలో భారీ పేలుడు... 18 మంది మృతి



బనస్కాంత జిల్లా దీసాలో ఘటన

మృతుల్లో మహిళలు, పిల్లలు

పేలుడు ధాటికి పూర్తిగా ధ్వంసమైన కర్మాగారం

## యూపీలోని కొన్ని పాఠశాలల్లో తెలుగు, తమిళం బోధిస్తున్నాం: యోగి ఆదిత్యనాథ్



పలు పాఠశాలల్లో ప్రాంతీయ భాషలను బోధిస్తున్నట్లు చెప్పిన యోగి

ఇతర భాషలు నేర్చుకుంటే ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరుగుతాయన్న యోగి

స్వార్థపూరిత రాజకీయ ప్రయోజనాల కోసం త్రిభాష సూత్రంపై వివాదం రాజేస్తున్నారని విమర్శ

## 900 రకాల మెడిసిన్ ధరలు పెంచిన కేంద్రం, నేటి నుంచి అమల్లోకి పెరిగిన ధరలు



న్యూఢిల్లీ : కేంద్ర ప్రభుత్వం నూతన ఆర్థిక సంవత్సరంలో మెడిసిన్ ధరలు అమాంతం పెంచేసింది. కేంద్ర రసాయనాలు, ఎరువుల మంత్రిత్వ శాఖ పరిధిలోని జాతీయ ఔషధ ధరల అథారిటీ 900 పైగా రకాల మెడిసిన్ ధరలను సవరించింది. పెరిగిన ధరలు ఏప్రిల్ 1వ తేదీ నుంచే మిగతా..2లో

# కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై మంత్రులతో చర్చించిన సీఎం రేవంత్ రెడ్డి



### కంచె గచ్చిబౌలి భూముల వివాదమే హాట్ టాపిక్గా..





- 400 ఎకరాల భూమిపై ప్రభుత్వం, హెచ్‌సీయూ మధ్య వివాదం
- మరోవైపు వర్సిటీ భూములు కాపాడుకుంటామంటూ విద్యార్థులు ఆందోళనలు
- అందుబాటులో ఉన్న మంత్రులతో ముఖ్యమంత్రి సమావేశం
- తాజా పరిస్థితులపై ఆరా తీసిన ముఖ్యమంత్రి

ఈ ప్రాంతాన్ని జాతీయ ఉద్యానవనంగా ప్రకటించాలని వన ఫౌండేషన్ ప్రజా ప్రయోజన వ్యాజ్యం దాఖలు చేసింది. దీనిని అత్యవసరంగా విచారణకు స్వీకరించాలని ఫౌండేషన్ తరఫు న్యాయవాది కోర్టును కోరారు. విచారణ చేపడతామని హైకోర్టు తెలిపింది. మంత్రులతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అత్యవసర సమావేశం నిర్వహించారు. హెచ్‌సీయూలో ఆందోళనపై సీఎం చర్చించారు.

హైదరాబాద్ : హైదరాబాద్‌లోని కంచ గచ్చిబౌలి ప్రాంతంలోని భూముల వ్యవహారంపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రులతో చర్చించారు. సుమారు 400 ఎకరాల భూములను పరిరక్షించాలని ప్రతిపక్షాలు, విద్యార్థి సంఘాలు, హెచ్‌సీయూ విద్యార్థులు నిరసనలు తెలుపుతున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి ఈ సమావేశం ఏర్పాటు చేశారు. మిగతా..2లో

## ఢిల్లీకి చేరిన కంచ గచ్చిబౌలి భూముల పంచాయితీ..
## కేంద్రం జోక్యం తప్పదా?



- పర్యావరణ, హెరిటేజ్ భూములను రక్షించాలని ఎంపీలు కోరారు.
- కంచ గచ్చిబౌలి భూముల విషయంలో జోక్యం చేసుకోవాలి
- 'రాష్ట్ర ప్రభుత్వం భూముల చదను పేరుతో కోర్టు ధిక్కరణకు పాల్పడుతోంది

హైదరాబాద్ : : కంచ గచ్చిబౌలి భూముల పంచాయితీ ఢిల్లీకి చేరింది. ఈ విషయంలో జోక్యం చేసుకోవాలని కేంద్ర మంత్రిని కోరారు తెలంగాణ బీజేపీ ఎంపీలు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుత ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. కంచ గచ్చిబౌలి భూముల విషయంలో జోక్యం చేసుకోవాలని.. కేంద్ర ప్రభుత్వాన్ని తెలంగాణ బీజేపీ ఎంపీలు కోరారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో కంచ గచ్చిబౌలి భూములపై కేంద్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రదాన్‌ను తెలంగాణ బీజేపీ ఎంపీలు కలిశారు. ఎంపీలు కొండా విశ్వేశ్వర్ రెడ్డి, ఈటల రాజేందర్, ధర్మపురి అరవింద్, నగేశ్ కేంద్రమంత్రిని కలిసి ఫిర్యాదు చేశారు.

భూములను రక్షించాలి..

పర్యావరణ, హెరిటేజ్ భూములను రక్షించాలని ఎంపీలు కోరారు. హైదరాబాద్ పర్యావరణ పరిరక్షణ సమతుల్యతకు కంచ గచ్చిబౌలి భూములు ఎంతో ప్రయోజనకరం అని వివరించారు. 700 రకాల ఔషధ మొక్కలు, 220 రకాల పక్షులతో ఆ ప్రాంతమంతా అలరారుతోందని చెప్పారు.

## ఇది చరిత్రలో నిలిచే పథకం - మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి



హైదరాబాద్ : సన్న బియ్యం పథకం నిరుపేదల ఆత్మగౌరవ పథకమని, చరిత్రలో నిలిచిపోయే పథకామని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు.మంగళవారం ఆయన నల్గొండ జిల్లా కనగల్ మండలం జి .ఎడవల్లి గ్రామంలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. గ్రామంలో నాలుగు కోట్ల 63 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ పేదలు సైతం పెద్దల మాదిరిగానే మిగతా..2లో

## పేదరికం నిర్మూలన దిశగా మంత్రి లోకేశ్ అడుగులు...
## నెరవేరుతున్న మంగళగిరి పేదల దశాబ్దాల కల



- ఎన్నికల్లో ఇచ్చిన ప్రధాన హామీ అమలు చేస్తున్న నారా లోకేశ్
- మంగళగిరిలో మొదటి దశలో 3 వేల ఇళ్ల పట్టాల పంపిణీకి రంగం సిద్ధం
- మన ఇల్లు-మన లోకేశ్ పేరుతో పట్టాల పంపిణీ
- ఏప్రిల్ 3 నుంచి పట్టాల పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం

అమరావతి : నారా లోకేశ్ హామీ మేరకు మంగళగిరి పేద ప్రజల కల నెరవేరబోతోంది. సార్వత్రిక ఎన్నికల్లో ప్రచార సమయంలో నారా లోకేశ్ తనను అత్యధిక మెజారిటీతో గెలిపిస్తే ప్రభుత్వ భూముల్లో నివసిస్తున్న వారికి శాశ్వత హక్కు కల్పిస్తూ పట్టాలు అందజేసి, మంగళగిరి పేద ప్రజల దశాబ్దాల కల నెరవేరుస్తానని హామీ ఇచ్చారు. చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా 91,413 ఓట్ల భారీ మెజారిటీతో మంగళగిరి ప్రజలు ఆయనను గెలిపించారు. గెలిచిన మొదటి రోజు నుంచే లోకేశ్ ఇచ్చిన ప్రతి హామీ అమలు చేసే దిశగా కార్యాచరణ మొదలుపెట్టారు.

2లో


## ఇప్పుడు నేనిచ్చే పింఛన్లు ఒకప్పుడు నొక్కిన అన్ని బటన్లకు సమానం: సీఎం చంద్రబాబు

### 3,4 సంవత్సరాల్లో అమరావతి కి పూర్వ వైభవాన్ని తీసుకువస్తాం

బాపట్ల జిల్లాలో చంద్రబాబు పర్యటన

పర్చూరు నియోజకవర్గం కొత్త గొల్లపాలెం గ్రామంలో పింఛన్ల పంపిణీ

ఇంటింటికీ తిరిగి పింఛన్లు ఇచ్చిన సీఎం



ఇప్పుడు తాను ఇస్తున్న ఫింఛన్లు ఒకప్పుడు నొక్కిన అన్ని బటన్లకు సమానం అని అన్నారు. పింఛన్ల రూపంలో నెలకు రూ.2,722 కోట్లు పంపిణీ చేస్తున్నామని వెల్లడించారు. ఏడాదికి రూ.33,100 కోట్లు ఖర్చవుతోందని తెలిపారు.

అమరావతి : బాపట్ల జిల్లా పర్చూరు నియోజకవర్గం కొత్త గొల్లపాలెంలో సీఎం చంద్రబాబు పేదల సేవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇంటింటికీ తిరిగి పింఛన్లు పంపిణీ చేసిన చంద్రబాబు అనంతరం ప్రజా సభకు హాజరయ్యారు. ఈ సందర్భంగా చంద్రబాబు ప్రసంగిస్తూ... ఇప్పుడు తాను ఇస్తున్న ఫించన్లు ఒకప్పుడు నొక్కిన అన్ని బటన్లకు సమానం అని అన్నారు. మిగతా..2లో

## అధైర్యపడొద్దు.. అండగా ఉంటా.. లింగమయ్య కుటుంబానికి వైఎస్ జగన్ భరోసా



అమరావతి : శ్రీ సత్యసాయి జిల్లాలో వైసీపీ కార్యకర్త కురుబ లింగమయ్య ఇటీవల దారుణహత్యకు గురయ్యారు. లింగమయ్య కుటుంబాన్ని మాజీసీఎం జగన్ పరామర్శించి ధైర్యం చెప్పారు. అండగా ఉంటామని వారికి భరోసా ఇచ్చారు. అటు లింగమయ్య హత్యతో రాప్తాడు నియోజకవర్గంలో పరిస్థితులు ఉద్రిక్తంగా మారాయి.

వైఎస్ జగన్ : శ్రీ సత్యసాయి జిల్లా రాప్తాడు నియోజకవర్గం పాపిరెడ్డిపల్లిలో హత్యకు గురైన కురుబ లింగమయ్య కుటుంబాన్ని మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి ఫోన్‌లో పరామర్శించారు. లింగమయ్య భార్య, ఆయన ఇద్దరు కుమారులు శ్రీనివాసులు, మురళితో మిగతా..2లో

## హెచ్‌సీఏ, సన్‌రైజర్స్ వివాదం...
## సీఎం ఆదేశాలతో విచారణ షురూ

- ఉచిత పాస్‌ల కోసం హెచ్‌సీఏ తీవ్ర ఒత్తిడికి గురి చేస్తోందన్న సన్‌రైజర్స్
- అధ్యక్షుడు జగన్మోహనరావు పలుమార్లు బెదిరించారంటూ ఆరోపణ
- ఎస్ఆర్‌హెచ్ ఆరోపణల నేపథ్యంలో సీఎం రేవంత్ విచారణకు ఆదేశం
- ఇవాళ ఉప్పల్ స్టేడియంలో విచారణకు వెళ్లిన విజిలెన్స్ అధికారులు



హైదరాబాద్ : ఉచిత పాస్‌ల కోసం హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ) తమను తీవ్ర ఒత్తిడికి గురి చేస్తోందని, అధ్యక్షుడు జగన్మోహనరావు పలుమార్లు బెదిరించారని సన్‌రైజర్స్ హైదరాబాద్ (ఎస్ఆర్‌హెచ్) ఆరోపించిన విషయం తెలిసిందే. మిగతా..2లో

## తాగు, సాగునీటికి డోకా లేదు.. క్లారిటీ ఇచ్చిన మంత్రి పొన్నం



హైదరాబాద్ : : తాగునీటి సరఫరా అంశాన్ని రాజకీయం చేయడం అసంతృప్తికరమని తెలంగాణ మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. మంగళవారం జిల్లాలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని మిగతా..2లో

## ఏప్రిల్ చివరినాటికి బీజేపీకి కొత్త అధ్యక్షుడు..!



వివరాలు 2లో..

జనం
రిపోర్టర్ తెలుగు దినపత్రిక
బుధవారం - 02 - ఏప్రిల్ - 2025

## గుజరాత్ లో విషాదం...
## బాణసంచా కర్మాగారంలో భారీ పేలుడు... 18 మంది మృతి

న్యూఢిల్లీ : గుజరాత్‌లోని బనస్కాంత జిల్లాలోని దీసాలో ఒక బాణసంచా కర్మాగారంలో నేడు భారీ పేలుడు సంభవించింది. ఈ ఘటనలో 18 మంది మృతి చెందగా, పలువురికి తీవ్ర గాయాలయ్యాయి. మృతుల్లో మహిళలు, పిల్లలు కూడా ఉన్నారు. పేలుడు ధాటికి కర్మాగారం పూర్తిగా ధ్వంసమైంది. సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. పేలుడు జరిగిన సమయంలో కర్మాగారంలో 30 మందికి పైగా కార్మికులు పనిచేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ ఘటనపై గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు రూ.4 లక్షల పరిహారం ప్రకటించారు. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. "దీసాలోని బాణసంచా కర్మాగారంలో జరిగిన ప్రమాదం నన్ను తీవ్రంగా కలచివేసింది. మృతుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నాను" అని ముఖ్యమంత్రి అన్నారు. పేలుడుకు గల కారణాలు ఇంకా తెలియరాలేదు. అయితే, బాణసంచా నిల్వ చేసిన గిడ్డంగిలో బాయిలర్ పేలడం వల్ల ప్రమాదం జరిగి ఉంటుందని అధికారులు భావిస్తున్నారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ ఘటనపై పలువురు రాజకీయ నాయకులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ప్రభుత్వం ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.

## యూపీలోని కొన్ని పాఠశాలల్లో
## తెలుగు, తమిళం బోధిస్తున్నాం: యోగి ఆదిత్యనాథ్

న్యూఢిల్లీ : ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని కొన్ని పాఠశాలల్లో తెలుగు, తమిళం, మలయాళం, కన్నడ, బెంగాలీ, మరాఠీ తదితర భాషలను బోధిస్తున్నామని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ వెల్లడించారు. జాతీయ విద్యా విధానంలోని భాగమైన త్రిభాషా సూత్రం అమలుపై తమిళనాడు, కేంద్ర ప్రభుత్వం మధ్య కొన్ని రోజులుగా తీవ్ర వివాదం కొనసాగుతున్న నేపథ్యంలో యోగి ఆదిత్యనాథ్ ఈ వ్యాఖ్యలు చేశారు. ఒక వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ, ఉత్తరప్రదేశ్‌లోని కొన్ని పాఠశాలల్లో దేశంలోని ఇతర ప్రాంతీయ భాషలను బోధి స్తున్నామని తెలిపారు. ఇతర రాష్ట్రాల భాషలను బోధిస్తే కొత్త ఉపాధి అవకాశాలు, ఉద్యోగాలు సృష్టించవచ్చని ఆయన అభిప్రాయపడ్డారు. తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్‌పై విమర్శలు గుప్పిస్తూ, స్వార్థ పూరిత రాజకీయ ప్రయోజనాల కోసం త్రిభాషా సూత్రంపై వివాదం రాజేస్తున్నారని ఆరోపించారు. ఇది యువత ఉపాధి అవకాశాలను దెబ్బతీస్తుందని ఆయన హెచ్చరించారు. యోగి ఆదిత్యనాథ్ వ్యాఖ్యలపై కాంగ్రెస్ నేత కార్తి చిదంబరం 'ఎక్స్' వేదికగా స్పందించారు. ఉత్తరప్రదేశ్‌లో తమిళంలో పాఠాలు చెప్పడానికి ఎంతమంది ఉపాధ్యాయులు ఉన్నారనే వివరాలను రాష్ట్ర ప్రభుత్వం తెలియజేయగలదా? అని ప్రశ్నించారు. అలాగే, తమిళ భాషను నేర్చుకోవడానికి ఎంతమంది విద్యార్థులు నమోదు చేసుకున్నారో కూడా చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.

## 900 రకాల మెడిసిన్ ధరలు పెంచిన కేంద్రం, నేటి నుంచి అమల్లోకి పెరిగిన ధరలు

మొదటి పేజి తరువాయి

అమల్లోకి రానున్నాయని జాతీయ ఔషధ ధరల అథారిటీ స్పష్టం చేసింది. గుండె సంబంధిత, డయాబెటిస్, క్రిటికల్ ఇన్ఫెక్షన్లకు సంబంధించిన మెడిసిన్లపై సైతం గరిష్టంగా 1.74 శాతం వరకు ధరలు పెరిగాయి. గత ఏడాదిలో పోలిస్తే ఈ సంవత్సరం WPI 0.00551 శాతం అధికంగా ఉంది.

చట్ట ప్రకారం ప్రతి ఏడాది మెడిసిన ధరల సవరణ

ప్రతి సంవత్సరం టోకు ధరల సూచిక ఆధారంగా NPPA అవసరమైన ఔషధాల ధరలను సవరిస్తుంటుంది. ' ఔషధాల (ధరల నియంత్రణ) చట్టం 2013 నిబంధనల ప్రకారం.. షెడ్యూల్ చేసిన ఔషధాల ధరలు హోల్సేల్ ధరల సూచిక ఆధారంగా ఏటా సవరిస్తారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి ఔషధాల ధరలు 0.00551 శాతం పెరిగాయి. ఇది వార్షిక మార్పు ఆధారంగా ఏప్రిల్ 1 నుంచి అమలులోకి వచ్చింది. ఔషధాల ధరల నియంత్రణ చట్టం DPCO, 2013 యొక్క పేరా 2(1) లో పేర్కొన్న విధంగా NPPA కొత్త ఔషధాల రిటైల్ ధరను కూడా నిర్ణయిస్తుందని కేంద్ర రసాయనాలు, ఎరువుల శాఖ సహాయ మంత్రి అనుప్రియా పటేల్ వెల్లడించారు.

ఔషధ ధరల నియంత్రణ సంస్థ.. 2023లో ఇదే సమయంలో 2024 సంవత్సరంతో పోల్చితే WPI లో వార్షిక మార్పు (ం) 1.74028 శాతం వరకు పెరిగిందని ఓ ప్రకటనలో తెలిపింది. నొప్పి నివారణ మెడిసిన్ డైక్లోఫెనాక్ టాబ్లెట్ రూ.2.09 సీలింగ్ ధరను కలిగి ఉంది. ఇబుప్రోఫెన్ టాబ్లెట్లు దాని 200 mg రూ.0.72, 400 mg డోసేజ్ రూ.1.22 ధర అయింది. యాంటీబయాటిక్ కోసం వాడే అజిత్రోమైసిన్ 250 ఎంజీకి 11.87 రూపాయలు, 500 ఎంజీ గ్రాముల డోసెజ్ ట్యాబ్లెట్ కు రూ.23.98 అయింది.

ఏది ఎంత కాస్ట్లీ అవుతోంది.. కొన్ని ముఖ్యమైన మెడిసిన్

– అమోక్సిసిలిన్, క్లావులానిక్ యాసిడ్ కలిగిన డ్రై సిరప్ ధర ఒక్క ఎంఎల్కు రూ2.09 గా నిర్ణయించారు.,– డైక్లోఫెనాక్ (పెయిన్ కిల్లర్) టాబ్లెట్కు గరిష్ట ధర రూ.2.09 అయింది.,– ఇబుప్రోఫెన్ (పెయిన్ కిల్లర్): 200 mg : టాబ్లెట్కు రూ.0.72, 400 mg టాబ్లెట్కు రూ.1.22.,,– డయాబెటిస్ మందులు (డపాగ్లిఫ్లోజిన్ ం మెట్ఫార్మిన్ హైడ్రోక్లోరైడ్ ం గ్లిమెపిరైడ్) టాబ్లెట్కు రూ.12.74.,– ఎసిక్లోవిర్ (యాంటీవైరల్) టాబ్లెట్ 200 mg : టాబ్లెట్ ధర రూ.7.74, 400 mg: టాబ్లెట్కు రూ.13.90.,

– హైడ్రాక్సీక్లోరోక్విన్ (యాంటీమలేరియల్): 200 mg టాబ్లెట్కు రూ.6.47, 400 mg టాబ్లెట్కు రూ.14.04.,జ్వరం, చెవి, కంటి, ముక్కు, అనస్తీషియా, గుండె, డయాబెటిస్, విటమిన్ టాబ్లెట్ల ధరలు పెరిగాయి. బేర్ మెటల్ స్టెంట్లపై గరిష్ట ధరను రూ. 10,692.69కి సవరించగా.. బయోరిసోర్బబుల్ వాస్కులర్ స్కాఫోల్డ్ / బయోడిగ్రేడబుల్ స్టెంట్, డ్రగ్–ఎలుటింగ్ స్టెంట్ ధర రూ. 38,933.14గా ఫిక్స్ చేశారు.

WPI ఆధారంగా ఔషధ తయారీదారులు ప్రతి ఏడాది గరిష్ట రిటైల్ ధరలను పెంచుకునే అవకాశం ఉంటుంది. ఇందుకోసం వీరు కేంద్రం నుంచి ఎలాంటి ముందస్తు అనుమతి తీసుకోవాల్సిన అవసరం లేదు. రసాయనాలు, ఎరువుల మంత్రిత్వ శాఖ పరిధిలోని NPPA టోకు ధరల సూచిక ఆధారంగా ప్రతి సంవత్సరం అవసరమైన మెడిసిన్ ఉత్పత్తుల ధరలను సవరిస్తుంది. ఈసారి 900 కు పైగా మెడిసిన్ ధరల్ని సవరించారు.ం

## ఢిల్లీకి చేరిన కంచ గచ్చిబౌలి భూముల పంచాయితీ.. కేంద్రం జోక్యం తప్పదా?

మొదటి పేజి తరువాయి

ఈ భూములను రియల్ ఎస్టేట్‌గా మార్చి వేల కోట్లు దండుకోవాలని చూస్తున్నారని ఎంపీలు ఆరోపించారు.

జోక్యం చేసుకోండి.. హెచ్‌సీయూ విద్యార్థులతోపాటు యావత్ హైదరాబాద్ ప్రజలంతా ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తున్నారని.. ఎంపీలు కేంద్రమంత్రికి వివరించారు. తక్షణమే గచ్చిబౌలి భూముల విషయంలో జోక్యం చేసుకుని.. తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఇటు కంచ గచ్చిబౌలి భూములపై కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ సంచలన వ్యాఖ్యలు చేశారు. బండి ఫైర్.. 'రాష్ట్ర ప్రభుత్వం వేలం వేయాలనుకున్న 400 ఎకరాల భూమి అటవీ పరిధిలోనిది. అటవీ లక్షణాలు కలిగిన ఏ భూమినైనా కేంద్ర ప్రభుత్వ ఆమోదం లేకుండా నరికివేయలేమని సుప్రీంకోర్టు తీర్పులున్నాయి. కంచ గచ్చిబౌలిలోని 400 ఎకరాల భూమికి సంబంధించి హైకోర్టులో కేసు నడుస్తోంది. వట ఫౌండేషన్ అనే ఎన్జీవో దాఖలు చేసిన కేసులో.. ఏప్రిల్ 7 నాటికి కౌంటర్ దాఖలు చేయాలని హైకోర్టు రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఆ భూములను వేలం వేయడం కుదరదు' అని సంజయ్ స్పష్టం చేశారు. కాంగ్రెస్ విధ్వంసం.. 'రాష్ట్ర ప్రభుత్వం భూముల చదను పేరుతో కోర్టు ధిక్కరణకు పాల్పడుతోంది. చెట్లను తొలగిస్తూ.. మొక్కలను పీకేస్తూ పర్యావరణ విధ్వంసానికి పాల్పడుతోంది. ఆ భూములను డీఫారెస్టైజేషన్ చేసి.. అమ్మి వేల కోట్లు దండుకోవాలనుకోవడం దుర్మార్గం. గత బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని మించి కాంగ్రెస్ ప్రభుత్వం దుర్మార్గంగా వ్యవహరిస్తోంది. ప్రజా ప్రయోజనాలకు కాకుండా.. ప్రభుత్వ భూములను అడ్డగోలుగా విక్రయించడాన్ని రేవంత్ రెడ్డి గతంలో వ్యతిరేకించిన సంగతి మర్చిపోయారా? ' అని బండి ప్రశ్నించారు. గుణపాఠం తప్పదు.. 'కంచ గచ్చిబౌలి భూముల విక్రయం కాంగ్రెస్ అవకాశవాద రాజకీయాలకు పరాకాష్ట. తక్షణమే గచ్చిబౌలి భూముల అమ్మకంపై ప్రభుత్వ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి. లేనిపక్షంలో ప్రజలే తగిన గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారు' అని కేంద్రమంత్రి బండి సంజయ్ స్పష్టం చేశారు.

## తాగు, సాగునీటికి డోకా లేదు.. క్లారిటీ ఇచ్చిన మంత్రి పొన్నం



మొదటి పేజి తరువాయి

ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. "కొంతమంది నాయకులు కావాలని అనవసర రాద్ధాంతం చేస్తున్నారు. వారి మాటలను పట్టించుకోవాల్సిన అవసరం లేదు," అని ఆయన వ్యాఖ్యానించారు. ఎల్ఎండి, మిడ్ మానేరు ప్రాజెక్టులలో తాగునీటి అవసరాలకు తగినన్ని నీటి నిల్వలు ఉన్నాయని మంత్రి తెలిపారు. గత ఏడాదితో పోల్చితే ఈసారి నీటి నిల్వలు మెరుగ్గానే ఉన్నట్లు ఆయన వివరించారు. కరీంనగర్ మున్సిపాలిటీ, మిషన్ భగీరథ ప్రాజెక్టు తాగునీటి అవసరాల కోసం తగినన్ని నీటి నిల్వలు ఉంచామని, మిగిలిన నీటిని సాగునీటి అవసరాల కోసం వదులుతున్నట్లు వెల్లడించారు.

నీటి నిల్వలు – గణాంకాలతో స్పష్టత

గత ఏడాది ఇదే రోజున లోయర్ మానేరు డ్యామ్ లో 5.00 టీఎంసీలు ఉండగా, ఈ ఏడాది 5.700 టీఎంసీలు ఉన్నాయి. మిడ్ మానేరు డ్యామ్ లో గత ఏడాది 8.00 టీఎంసీలు ఉండగా, ఈ ఏడాది 9.480 టీఎంసీల నీటి నిల్వలు ఉన్నాయి. జూలై 31 వరకు లోయర్ మానేరు డ్యాంలో తాగునీటి అవసరాల కోసం 6.90 టీఎంసీలు అవసరం అని ఆయన తెలిపారు. మిడ్ మానేరు డ్యామ్ నుంచి 3.00 టీఎంసీల నీటిని లోయర్ మానేరు డ్యాంకు విడుదల చేస్తున్నామని పేర్కొన్నారు. సాగునీటి అవసరాల కోసం జోన్–2 ఆయకట్టుకు ఈ నెల 6 వరకు 2500 క్యూసెక్కుల నీటిని అందించనున్నట్లు మంత్రి వివరించారు. "కరీంనగర్ మున్సిపాలిటీ, మిషన్ భగీరథ ప్రాజెక్టులకు తాగునీటి కొరత లేదని" మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. కొన్ని వర్గాలు కావాలని తాగునీటి సరఫరాపై అనవసరమైన అపోహలు కలిగించి ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నాయి అని ఆరోపించారు. "ప్రజలు నిజాన్ని అర్థం చేసుకుంటారు, అసత్య ప్రచారాలు చేసే వారికి తగిన బుద్ధి చెబుతారు" అని ఆయన హెచ్చరించారు. ప్రభుత్వం తాగునీటి సమస్యలను ముందస్తుగా అంచనా వేసి తగిన చర్యలు తీసుకుంటోందని మంత్రి తెలిపారు. ప్రజలకు నిరంతర తాగునీటి సరఫరా అందించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. తెలంగాణ ప్రజలు ప్రభుత్వానికి సహకరించాలని, నిరాధార ఆరోపణలను విశ్వసించవద్దని మంత్రి కోరారు.

# కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై మంత్రులతో చర్చించిన సీఎం రేవంత్ రెడ్డి

మొదటి పేజి తరువాయి



సమావేశానికి అందుబాటులో ఉన్న మంత్రులు హాజరయ్యారు. వారి నుంచి ప్రస్తుత పరిస్థితులపై ముఖ్యమంత్రి ఆరా తీశారు. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు శ్రీధర్ బాబు, జూపల్లి కృష్ణారావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీతక్క తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఇదిలా ఉండగా, కంచ గచ్చిబౌలి భూములపై హైకోర్టులో పిల్ దాఖలైంది. ఈ ప్రాంతాన్ని జాతీయ ఉద్యానవనంగా ప్రకటించాలని వన ఫౌండేషన్ ప్రజా ప్రయోజన వ్యాజ్యం దాఖలు చేసింది. దీనిని అత్యవసరంగా విచారణకు స్వీకరించాలని ఫౌండేషన్ తరఫు న్యాయవాది కోర్టును కోరారు. విచారణ చేపడతామని హైకోర్టు తెలిపింది. మంత్రులతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అత్యవసర సమావేశం నిర్వహించారు. హెచ్‌సీయూలో ఆందోళనపై సీఎం చర్చించారు. ఈ భేటీకి భట్టి విక్రమార్క, శ్రీధర్‌బాబు, జూపల్లి కృష్ణారావు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, సీతక్క హాజరయ్యారు. హెచ్‌సీయూతో పాటు కీలక అంశాలపై మంత్రుల బృందం చర్చించినట్లు సమాచారం. కాగా, హెచ్‌సీయూలో ఉద్రిక్తత నెలకొంది. యూనివర్సిటీ ముట్టడికి సీపీఎం, బీజేవైఎం నేతలు ముట్టడికి ప్రయత్నించారు. దీంతో అప్రమత్తమైన పోలీసులు వారిని అదుపులోకి తీసుకున్నారు. కాగా, కంచె గచ్చిబౌలిలోని 400 ఎకరాల భూములకు సంబంధించి మొదలైన వివాదం క్రమంగా ముదురుతోంది. భూములు తమవంటే తమవేనంటూ రాష్ట్ర ప్రభుత్వం, హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం (హెచ్‌సీయూ) వేర్వేరు వాదనలు వినిపిస్తూ 'ప్రకటనల యుద్ధానికి' తెరలేపాయి. మరోవైపు వర్సిటీ భూములు కాపాడుకుంటామంటూ విద్యార్థులు ఆందోళనలు కొనసాగిస్తున్నారు. విపక్షాలు వారి పోరాటానికి మద్దతు పలకడమే కాకుండా, ప్రభుత్వ వైఖరిపై విరుచుకు పడుతున్నాయి. దీంతో రాష్ట్రంలో ప్రస్తుతం కంచె గచ్చిబౌలి భూముల వివాదమే హాట్ టాపిక్‌గా మారింది. కంచె గచ్చిబౌలిలోని 400 ఎకరాల భూమిని 2004 లో చంద్రబాబు ప్రభుత్వం ఐఎంజీ అకాడమీకి అ ప్పగించింది. అయితే ఆ కంపెనీకి సామర్థ్యం లేద ని, కంపెనీ బోగస్ అని ఆ తర్వాత వచ్చిన వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ప్రభుత్వం ఆ కేటాయింపుల్ని రద్దు చేసింది. ఈ రద్దుపై ఐఎంజీ కోర్టును ఆశ్రయించింది. 21 ఏళ్ల పాటు జరిగిన న్యాయపోరాటం త ర్వాత ఆ భూములు ప్రభుత్వానివేనని సుప్రీంకోర్టు తీర్పునిచ్చింది. ఈ నేపథ్యంలో ఆ భూములను ప్రభుత్వం టీజీఐఐసీకు కేటాయించింది. ఆ భూ ములను అభివృద్ధి చేసి పరిశ్రమలకు విక్రయించాల ని టీజీఐఐసీ నిర్ణయించి నోటిఫికేషన్ జారీ చేసింది. అయితే ఆ భూములు హెచ్‌సీయూవి అంటూ విద్యార్థులు ఆందోళనలకు దిగడంతో వివాదం మొదలైంది.

## ఇది చరిత్రలో నిలిచే పథకం - మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

మొదటి పేజి తరువాయి

సన్న బియ్యం తినాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం పథకాన్ని తీసుకువచ్చిందని తెలిపారు.

పదేళ్లలో ఒక్క రేషన్‌కార్డు ఇవ్వలేదు

గత ప్రభుత్వం 10 ఏళ్లలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని, తమ ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులకు 20 లక్షల మందిని పేర్లు చేర్పించిందన్నారు. రూ. మూడు కోట్ల పది లక్షల మందికి సన్నబియ్యాన్ని ఇవ్వనున్నామని తెలిపారు. రూ. 5 లక్షల రూపాయలతో ఇందిరమ్మ ఇల్లు ఇవ్వనున్నామని చెప్పారు. కనగల్ మండలంలో 20 ఏళ్ల కింద ఒక్కొక్కటి లక్ష రూపాయలతో తాను 500 ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చామని ,ఇప్పుడు మళ్లీ ఐదు లక్షలతో ఇల్లు కట్టిస్తామని చెప్పారు. ఉచిత బస్సు, రైతు బీమా, రైతు భరోసా, ఎల్పిజి కనెక్షన్లను తమ ప్రభుత్వం ఇవ్వడం జరిగిందన్నారు. ఉచిత బస్సు సౌకర్యం కోసం ఇప్పటివరకు 4000 కోట్లు ఖర్చు చేశామని తెలిపారు.

దక్షిణ తెలంగాణను ఎండబెట్టింది..

గత ప్రభుత్వం దక్షిణ తెలంగాణను ఎండబెట్టి ఆంధ్రకు నీళ్లు తీసుకెళ్లిందని, ఎస్ఎల్‌బీసీని పట్టించుకోలేదని, తాము అధికారంలోకి వచ్చిన తర్వాత 4518 కోట్లు బడ్జెట్లో కేటాయించామని మంత్రి కోమటిరెడ్డి అన్నారు. ఎస్ఎల్బీసీ టన్నెల్ మిషన్ చెడిపోతే అమెరికా నుండి తెప్పించి బాగు చేయించి పనులు మొదలుపెట్టినప్పటికీ దురదృష్టవశాత్తు అటు వైపు నుండి టన్నెల్ కూలిపోవడం వల్ల పనులు ఆగిపోయాయని అన్నారు. సంవత్సరంలోగా టన్నెల్ పూర్తి చేస్తామని తెలిపారు. కనగల్ మండలంలో 80 కోట్ల రూపాయలతో రోడ్ల పనులు చేపట్టడం జరిగిందన్నారు. జి ఎడవెల్లి చెరువు అలుగు గండి మరమ్మతుకు కోటి 30 లక్షల రూపాయలను మంజూరు చేశామని, వారం రోజుల్లో పనులు ప్రారంభిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ ఇలా త్రిపాఠి, అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ గౌడ్, అనూప్ రెడ్డి , నల్గొండ ఆర్డీవోవై. అశోక్ రెడ్డి, డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, మార్కెటింగ్ ఎడి ఛాయాదేవి, డిసిఓ పత్యా నాయక్,, పంచాయతీరాజ్ ఈ ఈ గిరిధర్, తదితరులు పాల్గొన్నారు .

## అధైర్యపడొద్దు.. అండగా ఉంటా..
## లింగమయ్య కుటుంబానికి వైఎస్ జగన్ భరోసా

మొదటి పేజి తరువాయి

జగన్ ఫోన్‌లో మాట్లాడారు. లింగమయ్య హత్యకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు.

దారికాచి దాడి.. : ఉగాది పండగ రోజు గుడికి వెళ్లి వస్తుండగా.. దారి కాచిన దుండగులు దాదాపు 20 మంది తమ తండ్రిని దారుణంగా హతమార్చారని వారు జగన్‌కు వివరించారు. హత్యకు సంబంధించిన కారణాలను చెప్పారు. పార్టీ తప్పకుండా అండగా ఉంటుందని, ఆదుకుంటుందని జగన్ లింగమయ్య కుటుంబానికి భరోసా ఇచ్చారు. అధైర్యపడొద్దని.. వచ్చే వారం తాను స్వయంగా వస్తానని జగన్ చెప్పారు.

ధైర్యంగా ఉండండి.. : అయితే.. గ్రామంలో తమకు రక్షణ లేదని, స్థానిక ఎస్ఐ పూర్తిగా ఏకపక్షంగా వ్యవహరిస్తూ.. తమను భయాందోళనకు గురి చేస్తున్నారని లింగమయ్య కొడుకు ప్రస్తావించారు. దీనిపై స్పందించిన జగన్.. పార్టీ జిల్లా నేతలు, లీగల్ సెల్‌ను అప్రమత్తం చేస్తామని, వారు తగిన రక్షణ కల్పిస్తారని ధైర్యం చెప్పారు. 'మీ కుటుంబానికి ఏం జరిగినా చూస్తూ ఊరుకోబోం. అండగా నిలుస్తాం. అన్ని విధాలుగా ఆదుకుంటాం. ఏ మాత్రం భయపడొద్దు. ధైర్యంగా ఉండండి' అని జగన్ లింగమయ్య కుటుంబానికి భరోసా ఇచ్చారు.

ప్రశ్నిస్తే చంపేస్తారా.. : అధికార పార్టీ అన్యాయాలను ప్రశ్నించినందుకు.. బీసీ వర్గానికి చెందిన కురుబ లింగమయ్యను టీడీపీ నాయకులు పొట్టనపెట్టుకున్నారని జగన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కురుబ లింగమయ్య హత్యను ఖండించారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయని.. కురబ లింగమయ్య హత్యే దీనికి నిదర్శనమని వ్యాఖ్యానించారు. పార్టీ కార్యకర్త కురుబ లింగమయ్య కుటుంబానికి జగన్ ప్రగాఢ సంతాపం తెలిపారు.టీడీపీ నాయకులపై ఆరోపణలు.. : లింగమయ్య హత్య కేసులో టీడీపీపై ఆరోపణలు ఉన్నాయి. రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి సంచలన ఆరోపణలు చేశారు. టీడీపీ నాయకులే లింగమయ్యను హతమార్చారని ఆరోపించారు. తాను లింగమయ్య కుటుంబాన్ని పరామర్శించడానికి వెళ్తే అడ్డుకున్నారని చెప్పారు. ఈ కేసులో ఇద్దర్ని పోలీసులు అరెస్టు చేశారు. ఆదర్శ్, మంజునాథ్ నాయుడులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

## హెచ్‌సీఏ, సన్‌రైజర్స్ వివాదం... సీఎం ఆదేశాలతో విచారణ షురూ

మొదటి పేజి తరువాయి

ఇలాగైతే తాము హైదరాబాద్ వదిలి వెళ్లిపోతామని సన్‌రైజర్స్ హెచ్చరించింది కూడా. సన్‌రైజర్స్ ఆరోపణల నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విచారణకు ఆదేశించారు. సమగ్ర విచారణ జ ఇవ్వాలని విజిలెన్స్ అధికారులను ఆదేశించారు. సీఎం ఆదేరిపి నివేదికశాల మేరకు విజిలెన్స్ అధికారులు ఈ వివాదంలో నిజానిజాలు రాబట్టేందుకు ఈరోజు ఉప్పల్ స్టేడియానికి వెళ్లారు. విజిలెన్స్ చీఫ్ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి నేతృత్వంలో విచారణ కొనసాగుతోంది. హెచ్‌సీఏ అధ్యక్షుడు జగన్మోహనరావు, మైదానం సిబ్బందిని అధికారులు విచారిస్తున్నారు. టికెట్ల విక్రయం, పాస్‌ల జారీ తదితర విషయాలను అధికారులు వారిని అడిగి తెలుసుకుంటున్నారు. కాగా, గతంలోనూ హెచ్‌సీఏలో అక్రమాలు జరుగుతున్నాయంటూ భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్ రెడ్డి ఫిర్యాదు మేరకు ఉప్పల్ స్టేడియంలో తనిఖీలు జరిగిన విషయం తెలిసిందే.

## ఏప్రిల్ చివరినాటికి బీజేపీకి కొత్త అధ్యక్షుడు..!

న్యూఢిల్లీ : ఏప్రిల్ చివరి నాటికి భారతీయ జనతాపార్టీకి నూతన జాతీయ అధ్యక్షుడు ఎన్నిక కానున్నారు. ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్ సమావేశాలు ముగిసిన వెంటనే అధ్యక్షుడి ఎన్నిక ప్రక్రియ ప్రారంభం అవుతుందని సంబంధిత వర్గాలు తాజాగా వెల్లడించాయి. రానున్న వారం రోజుల్లో ఉత్తర్‌ప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు, పశ్చిమబెంగాల్ సహా మిగిలిన రాష్ట్రాల అధ్యక్షుల పేర్లను ప్రకటించనున్నట్లు సదరు వర్గాలు తెలిపినట్లు జాతీయ మీడియాలో వరుస కథనాలు వస్తున్నాయి. పార్టీ రాజ్యాంగం ప్రకారం.. జాతీయ అధ్యక్షుడిని ఎన్నుకునే ప్రక్రియను ప్రారంభించే ముందు కనీసం సగం రాష్ట్ర యూనిట్లలో సంస్థాగత ఎన్నికలు పూర్తి చేయాల్సి ఉంటుంది. ఇందులో భాగంగానే ప్రస్తుతం జరుగుతున్న సంస్థాగత ఎన్నికలు సజావుగా సాగుతున్నాయని పార్టీ వర్గాలు తెలిపాయి. 19 రాష్ట్ర అధ్యక్షుల పేర్లను ప్రకటించిన తర్వాత.. పార్టీ తదుపరి జాతీయ అధ్యక్షుడి కోసం ప్రక్రియ ప్రారంభమవుతుంది. అయితే, ఇప్పటికే 13 రాష్ట్రాల్లో సంస్థాగత ఎన్నికలు పూర్తయ్యాయి. ఆయా రాష్ట్ర అధ్యక్షుల పేర్లను కూడా ప్రకటించారు. ఈ నేపథ్యంలో మిగిలిన రాష్ట్రాల అధ్యక్షుల పేర్లను కూడా ప్రకటించిన అనంతరం పార్టీ జాతీయ అధ్యక్షుడి ఎన్నిక ప్రక్రియను ప్రారంభించనున్నారు. అది ఈ నెల చివరినాటికి పూర్తవుతుందని సమాచారం. ఏప్రిల్ చివరికి జేపీ నడ్డా స్థానంలో కొత్త అధ్యక్షుడు బాధ్యతలు స్వీకరించే అవకాశం ఉందని ఆ పార్టీ వర్గాలు వెల్లడించాయి. కాగా, ప్రస్తుతం బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా జేపీ నడ్డా ఉన్న విషయం తెలిసిందే. 2020లో ఆయన బీజేపీ అధ్యక్ష బాధ్యతలు స్వీకరించారు. ఇక ఇటీవలే కేంద్రంలో ఎన్డీయే కూటమి మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత నడ్డాను కేంద్ర మంత్రి వర్గంలోకి తీసుకున్నారు. ప్రస్తుతం ఆయన పార్టీ జాతీయ అధ్యక్షుడితోపాటు కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రిగానూ వ్యవహరిస్తున్నారు. ఇక పార్టీ చీఫ్ పదవీకాలం మూడు సంవత్సరాలే. దీంతో ఇటీవలే ఆయన పదవీకాలం ముగిసింది. అయితే, 2024 లోక్‌సభ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని నడ్డా పదవీకాలాన్ని పొడిగించారు. బీజేపీ తొలి అధ్యక్షుడిగా అటల్ బిహారీ వాజ్‌పేయి 1980 నుంచి 1986 వరకు పనిచేశారు. లాల్ కృష్ణ అద్వాణి పలుమార్లు పార్టీ అధ్యక్షుడిగా పనిచేశారు. 1986–1990, 1993–1998, 2004–2005 వరకు ఆయన ఆ పదవీ బాధ్యతలు నిర్వహించారు. మురళీ మనోహర్ జోషి 1991 నుంచి 1993 వరకు, కుషబావు థాకరే 1998 నుంచి 2000 వరకు, బంగారు లక్ష్మణ్ 2000 నుంచి 2001 వరకు, కె జానాకృష్ణమూర్తి 2001 నుంచి 2002 వరకు, ఎం వెంకయ్యానాయుడు 2002 నుంచి 2004 వరకు, రాజ్‌నాథ్ సింగ్ 2005 నుంచి 2009 వరకు, 2013 నుంచి 2014 వరకు, నితిన్ గడ్కరి 2010 నుంచి 2013 వరకు, అమిత్‌షా 2014 నుంరి 2017 వరకు, 2017 నుంచి 2020 వరకు అధ్యక్షులుగా పనిచేశారు. జేపీ నడ్డా 2020 జనవరి 20న పార్టీ జాతీయ అధ్యక్షుడిగా ఎన్నికై అప్పటి నుంచి పదవిలో కొనసాగుతున్నారు.

## పేదరికం నిర్మూలన దిశగా మంత్రి లోకేశ్ అడుగులు...
## నెరవేరుతున్న మంగళగిరి పేదల దశాబ్దాల కల

మొదటి పేజి తరువాయి




ఎన్నికల ముందు ఆయన ఇచ్చిన హామీల్లో ప్రధానమైంది ఇళ్ల పట్టాల సమస్య. ఎన్నో ఏళ్లుగా పేద ప్రజలు ప్రభుత్వ భూముల్లో నివాసాలు ఏర్పాటు చేసుకొని నివసిస్తున్నారు. వారంతా తాము నివసిస్తున్న భూమిని, రెక్కల కష్టంతో నిర్మించుకున్న గూడుని క్రమబద్ధీకరించాలని ఏళ్లుగా డిమాండ్ చేస్తూనే ఉన్నారు. మంగళగిరి శాసనసభ్యుడిగా నారా లోకేశ్ పేదల పట్ల తనకు ఉన్న చిత్తశుద్ధిని కార్యాచరణలో పెట్టారు. గత పది నెలల్లో ప్రభుత్వ భూముల్లో నివసిస్తున్న ప్రజల వివరాల సేకరణ దగ్గర నుంచి వివిధ శాఖలతో సమన్వయం, పేద ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అధికారులే ఇళ్లకు వెళ్లి దరఖాస్తులు నింపడం వరకూ అన్నీ దశలను ఆయన స్వయంగా పర్యవేక్షించారు. అత్యంత క్లిష్టమైన అటవీ భూములు, రైల్వే భూముల సమస్యను కూడా పట్టుదలగా తీసుకొని పరిష్కారం వైపు అడుగులు వేస్తున్నారు. మొదటి దశలో 3 వేల ఇళ్ల పట్టాల పంపిణీకి రంగం సిద్ధం చేశారు. ప్రభుత్వ భూముల్లో నివసిస్తున్న వారి భూమిని, వారు నిర్మించుకున్న ఇంటిని క్రమబద్ధీకరిస్తూ శాశ్వత హక్కు కల్పిస్తూ ఇంటి పట్టాలు అందజేయనున్నారు. ఏప్రిల్ 3న మొదటి పట్టాను ఉండవల్లి గ్రామంలో నారా లోకేశ్ అందజేయనున్నారు. ఆయన స్వయంగా లబ్ధిదారుల నివాసానికి వెళ్లి పట్టా అందజేసి మన ఇల్లు-మన లోకేశ్ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు. ఏప్రిల్ 4 నుంచి మంగళగిరి డాన్ బాస్కో స్కూల్ ను అనుకొని ఉన్న ఖాళీ స్థలంలో ఏర్పాటు చేస్తున్న వేదికపై లబ్ధిదారులకు లోకేశ్ ఇళ్ల పట్టాలు అందజేయనున్నారు. ఏప్రిల్ 4న యర్రబాలెం, నీరుకొండ, కాజా గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలు ఇవ్వనున్నారు. ఏప్రిల్ 7న పెనుమాక, ఉండవల్లి, ఇప్పటం, కొలనుకొండ, పద్మశాలి బజార్ ప్రాంతాలకు చెందిన లబ్ధిదారులకు పట్టాలు అందజేస్తారు. ఏప్రిల్ 8న రత్నాల చెరువు, మహానాడు–2కు చెందిన లబ్ధిదారులకు పట్టాలు ఇవ్వనున్నారు.రువు, మహానాడు–2కు చెందిన లబ్ధిదారులకు పట్టాలు ఇవ్వను ఏప్రిల్ 11న సీతానగరం, సలాం సెంటర్, డ్రైవర్స్ కాలనీకు చెందిన లబ్ధిదారులకు, ఏప్రిల్ 12న మహానాడు–1, ఉండవల్లి సెంటర్ ప్రాంతాలకు చెందిన లబ్ధిదారులకు లోకేశ్ పట్టాలు అందజేయనున్నారు. మొత్తంగా మూడువేలకు పైగా పట్టాల పంపిణీకి ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల ముఖ్యనేతలు, నారా లోకేశ్ భారీ విజయానికి కృషి చేసిన ఆయా గ్రామాల, వార్డుల ముఖ్య నాయకులు పాల్గొననున్నారు.

# ఇప్పుడు నేనిచ్చే పింఛన్లు ఒకప్పుడు నొక్కిన అన్ని బటన్లకు సమానం: సీఎం చంద్రబాబు

మొదటి పేజి తరువాయి

పింఛన్ల రూపంలో నెలకు రూ.2,722 కోట్లు పంపిణీ చేస్తున్నామని వెల్లడించారు. ఏడాదికి రూ.33,100 కోట్లు ఖర్చవుతోందని తెలిపారు. గతంలో ఒక నెల పింఛను తీసుకోకపోతే ఆ డబ్బు వచ్చే పరిస్థితి లేదని, కానీ నేను ఒక నెల పింఛను తీసుకోకపోతే రెండవ లేదా మూడో నెల తీసుకునే అవకాశం ఇచ్చానని వి వరించారు. రెండు నెలలు పింఛన్లు తీసుకోనివారు 93,300 మంది ఉన్నారని వెల్లడించారు. డబ్బు మిగుల్చుకోవాలనుకుంటే నెలకు రూ.76 కోట్లు మిగులుతుందని చంద్రబాబు పేర్కొన్నారు. పేదలకు అండగా ఉండాలని నెలకు అదనంగా రూ.76 కోట్లు ఇస్తున్నామని చెప్పారు. రాష్ట్రంలోని కోటిన్నర లక్షల కుటుంబాలకు గాను 64 లక్షల పింఛన్లు ఇస్తున్నామని పేర్కొన్నారు. రాష్ట్రంలో సగటున రెండున్నర కుటుంబాలకు పింఛను ఇచ్చిన ఘనత టీడీపీ ప్రభుత్వానిదని అన్నారు. కొందరికి సంపాదించే దాని కంటే ఎక్కువ ఆదాయం వస్తోందని తెలిపారు. పింఛన్ల పంపిణీ సజావుగా సాగుతోందా? లేదా? అనేది తెలుసుకుంటున్నానని అన్నారు. పింఛన్లు తీసుకోవడం ప్రజల హక్కు.. గౌరవంగా పింఛన్లు ఇవ్వాలని సిబ్బందికి చెబుతున్నామని స్పష్టం చేశారు. ప్రతి నెల 1వ తారీఖునే 98 శాతం పింఛన్లు పంపిణీ చేస్తున్నారని చంద్రబాబు వెల్లడించారు. "పేదరికం లేని సమాజాన్ని చూడాలన్నదే నా జీవితాశయం. అందుకే మార్గదర్శి బంగారు కుటుంబం పేరుతో కొత్త విధానం తీసుకువస్తున్నాం. పేదలను ఆదుకోవడమే ప్రభుత్వ లక్ష్యం. రాష్ట్రంలో ప్రతి ఒక్కరికీ పని కల్పిస్తాం. ఇంటింటికీ సౌర విద్యుత్ వెలుగులు అందాలి. తాగునీరు, డ్రెయినేజి, వంట గ్యాస్, ఇంటర్నెట్ సహా అన్ని మౌలిక వసతులు కల్పిస్తాం. ప్రతి గ్రామం మోడల్ గ్రామం రూపుదిద్దుకోవాలి. ప్రజలే ముందు... ఆ తర్వాతే మిగతా పనులు. ముందుండి నడిపించాలనే ఉద్దేశంతో క్షేత్రస్థాయిలో పనిచేస్తున్నాను. రాష్ట్ర పునర్ నిర్మాణం చేపట్టే బాధ్యత తీసుకుంటానని గతంలోనే చెప్పాను. గతంలో ఇచ్చిన మాట ప్రకారమే ముందుకెళుతున్నాం" అని వివరించారు. ప్రజావేదికలో మాట్లాడిన సీఎం చంద్రబాబు.. ఆ గ్రామం టీడీపీ కి కంచుకోట అన్నారు. రాష్ట్రంలో అరాచకాన్ని అరికట్టడానికి పవన్ కళ్యాణ్, బీజేపీ తో కలిసి పోటీ చేసినట్లు ఆయన గుర్తుచేశారు. 43 సంవత్సరాలుగా పార్టీని ఆదుకున్న మీ కోసం కొత్తగొల్లపాలెం వచ్చానని అక్కడి ప్రజలకు తెలిపారు. ఇవాళ పెన్షన్ల పంపిణీలో భాగంగా కొత్తగొల్లపాలెంలో బత్తుల జాలమ్మ ఇంటికి వెళ్లి వితంతు పింఛన్ ను సీఎం చంద్రబాబు అందజేశారు. అలాగే ఎన్టీఆర్ భరోసా పింఛన్ లబ్దిదారు సుభాషిణి ఇంటికి వెళ్ళి పింఛన్ అందించారు. సుభాషిణి కుటుంబ సభ్యుల వివరాలు, ఎదుర్కొంటున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ప్రజావేదిక వద్ద మహిళా సంఘాలు ఏర్పాటు చేసిన స్టాల్స్ ను చంద్రబాబు పరిశీలించారు. నారా భువనేశ్వరి కోసం చేనేత కార్మికులు నేసిన పట్టు చీర సీఎం చంద్రబాబు 12వేలకు కొనుగోలు చేశారు. అనంతరం ప్రజావేదికలో మాట్లాడిన చంద్రబాబు.. 7 గంటలకే మీ ఇంటి తలుపు తట్టి పింఛన్ ఇస్తున్నామని తెలిపారు. గతంలో ప్రజల సమస్యల్ని మాట్లాడితే దాడులు చేశారని వైసీపీ పాలనను గుర్తుచేశారు. అలాగే రాష్ట్రాన్ని పునర్నిర్మాణం చేస్తానని హామీ ఇచ్చానని, ఇప్పుడు 63 లక్షల మందికి పింఛన్లు ఇస్తున్నామని తెలిపారు. ఎన్టీఆర్ మొదటి సారి పింఛన్లు పంపిణీ చేశారని, దేశంలో ఎక్కడా లేని విధంగా పింఛన్లు ఇస్తున్నామని చంద్రబాబు గుర్తుచేశారు. గతంలో బటన్ నొక్కామని చెప్పారని, మీ బటన్లు అన్నీ నా పింఛన్ తో సమానమంటూ మాజీ సీఎం జగన్ ను ఉద్దేశించి చంద్రబాబు వ్యాఖ్యానించారు. ఉద్యోగులు ప్రజా సేవలో బాగా పని చేస్తున్నారని చంద్రబాబు ప్రశంసించారు.మనకంటే ధనికమైన రాష్ట్రం తెలంగాణాలో మనకంటే తక్కువ పింఛన్ ఉందన్నారు. తాను ఏం సంక్షేమ కార్యక్రమాలు చేస్తున్నానో విమర్శించే వాళ్ళు కళ్ళుండి చూడాలన్నారు. అమరావతి రాజధానిని గాడిలో పెట్టామని, 3,4 సంవత్సరాల్లో అమరావతి కి పూర్వ వైభవాన్ని తీసుకువస్తామని తెలిపారు. 2027 కి పోలవరం పూరి చేసి నదులు అను సంధానం చేస్తామన్నారు. విశాఖ ఉక్కుని దివాళా తీయించారని వైసీపీ పాలనపై విమర్శలు గుప్పించారు. విశాఖ ఉక్కుకి 11 వేల కోట్లు నిధులు తీసుకువచ్చామని గుర్తు చేశారు. విశాఖ స్టీల్ కూడా గాడిలో పడిందన్నారు.విశాఖ కి రైల్వే జోన్ కూడా వచ్చిందన్నారు. గతంలో రోడ్లు గుంటలమయంగా మారాయని, హాస్పిటల్ కి వెళ్ళాలంటే రోడ్డుపైనే డెలివరీ అయ్యేదని గుర్తుచేశారు. మరోవైపు ఈ నెలలోనే డిఎస్సీ పూర్తి చేసి స్కూల్స్ ప్రారంభం అయ్యే నాటికి కొత్త టీచర్లను నియమిస్తామన్నారు. వారసత్వంగా తనకు అప్పు వచ్చిందని, 10 లక్షల కోట్లు అప్పు ఉందని చంద్రబాబు గుర్తుచేశారు. సంక్షేమం, అభివృద్ధి సమానంగా చేస్తానన్నారు. తల్లికి వందనం మే లో ఇస్తానన్నారు. ఎంత మంది పిల్లలు ఉంటే అంత మంది కీ తల్లికి వందనం ఇస్తామని చంద్రబాబు తెలిపారు. నాలుగు నెలలకి ఒకసారి ఉచితంగా గ్యాస్ సిలిండర్ ఇస్తానని వెల్లడించారు. రైతుల పంటలకు గిట్టుబాటు ధర ఇస్తామన్నారు. మే, జూన్ లో వేట నిషేధ సమయంలో మత్స్యకారులకి 20 వేలు ఇస్తామన్నారు. రాష్ట్రంలో ప్రతి ఒక్కరికి పని కల్పిస్తామని చంద్ర బాబు తెలిపారు. వ్యవసాయంలో మోడరైజేషన్ తీసుకువస్తామన్నారు. రాష్ట్ర ప్రజల కోసం డబ్బులు సంపాదిస్తానన్నారు. అంబేద్కర్ షెడ్యూల్ కులంలో పుట్టిన 12వ సంతా నమని, లండన్ లో అంబేద్కర్ చదువుకోడానికి బరోడా సాయం చేశారని గుర్తుచేశారు. అంబేద్కర్ రాజ్యాంగం రాసే స్థాయికి ఎదిగారన్నారు.. అబ్దుల్ కలామ్ కి అయ్యర్ అనే వ్యక్తి ఆపన్న హస్తం అందించారన్నారు. కలాం చరిత్రలో నిలిచిపోయారన్నారు. డ్వాక్రా సంఘాలకు పొదుపు నేర్పించారని, ఇప్పుడు వారి వద్ద 35 వేల కోట్లు పొదుపు డబ్బులు ఉన్నాయన్నారు. 2029కి రాష్ట్రంలో జీరో పేదరికం చూడాలనేది తన లక్ష్యమని చంద్రబాబు తెలిపారు. సెల్ ఫోన్ నిత్యావసర వస్తువుగా మారిందన్నారు. గతంలో తాను సెల్ ఫోన్ గురించి చెబితే అందరూ నవ్వారని, పట్టణ ప్రాంతాల్లో 2 సెంట్లు, గ్రామీణ ప్రాంతాల్లో 3 సెంట్లు ఇస్తామని తెలిపారు. ఐదేళ్లలో ఇళ్ళు లేని అందరికీ ఇళ్ళు కట్టిస్తామన్నారు.

## సింగరేణి ప్రభుత్వ రంగ సంస్థ లో తొలిసారి గా చీఫ్ మెడికల్ ఆఫీసర్ గా పదవి బాధ్యతలు....



రామగుండం ( జనం రిపోర్టర్ ) : రామగుండం:ఏప్రిల్ 01. దాదాపు వందేళ్లకు పైగా చరిత్ర వున్నా సింగరేణి ప్రభుత్వ రంగ సంస్థ లో తొలిసారి గా చీఫ్ మెడికల్ ఆఫీసర్ గా పదవి బాధ్యతలు చేపడుతున్న, దళిత ముద్దు బిడ్డ డాక్టర్. కిరణ్ రాజ్ కుమార్ ని కలిసి పూల బోకే ఇచ్చి, శాలువా తో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. మాల సంఘం నాయకులు, కొండ. కుమార్, రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ మాల సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ సంఘాల.పద్మారావు, టి టి సి ఇన్స్ట్రక్టర్ దావు.రమేష్, ఆర్జి-2 ఎచ్ ఎం ఎస్ వైస్ ప్రెసిడెంట్ కె.శ్రీనివాసరావు, తదితరులు ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు.

## నూతన బొలెరో వాహనం ని ప్రారంభించి న అర్జీ వన్ జీఎం లలిత్ కుమార్...





రామగుండం: ( జనం రిపోర్టర్ ) : రామగుండం:ఏప్రిల్ 01. అర్జీ వన్ ఏరియా వర్క్ షాప్ లో వేసవి అవసరాలను దృష్టిలో ఉంచుకొని కార్మికుల క్వాటర్స్, మైన్స్ లో కరెంటు సమస్యలు పరిష్కరించడానికి, అర్జీ వన్ ఏరియా వర్క్ షాప్ డిజియం గీతేంద్ర సింగ్ అడిగిన వెంటనే అర్జీ వన్ జీఎం లలిత్ కుమార్ నూతన బొలెరో వాహనం అందించడం జరిగినది.మంగళవారం పూజ కార్యక్రమం నిర్వహించి, నూతన బొలెరో వాహనం ని ప్రారంభించడం జరిగినది.ఈ కార్యక్రమంలో డీజీఎం గీతేంద్ర సింగ్,ఇంజనీర్స్ చంద్రశేఖర్, శ్రీనివాస్, ఫోర్మెన్స్ కిషోర్, శంకర్,రాజేశ్వర్ రావు, కార్మికులు పాల్గొన్నారు.

## గోదావరిఖని

## కూరగాయల మార్కెట్ అభివృద్ధి పనులకు భూమి పూజ...



రామగుండం ( జనం రిపోర్టర్ ) : రామగుండం:ఏప్రిల్ 01. గోదావరిఖని కూరగాయల మార్కెట్ అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం సందర్భంగా మంగళవారం రామగుండం శాసనసభ్యులు మఖాన్ సింగ్ రాజ్ ఠాకూర్ ఆదేశాల మేరకు, జూనియర్ కాలేజ్ గ్రౌండ్‌లో భూమి పూజ నిర్వహించారు. మార్కెట్ అభివృద్ధి పనుల కారణంగా హెూల్‌సేల్ వ్యాపారులకు అసౌకర్యం కలగకుండా ఉండేందుకు, తాత్కాలికంగా వారి వ్యాపారాలను జూనియర్ కాలేజ్ గ్రౌండ్‌లో కొనసాగించేందుకు ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మహంకాళి స్వామి , బీసీ సెల్ అధ్యక్షుడు గట్ల రమేష్ , హెూల్‌సేల్ వ్యాపారస్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహంకాళి స్వామి మాట్లాడుతూ, కూరగాయల మార్కెట్ అభివృద్ధి పూర్తయ్యేంత వరకు వ్యాపారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ చేస్తున్నారని తెలిపారు. హెూల్సేల్ వ్యాపారులు ఈ తాత్కాలిక ఏర్పాట్లను స్వాగతిస్తూ, అభివృద్ధి పనులు త్వరగా పూర్తవాలని ఆకాంక్షించారు. అధికారుల పర్యవేక్షణలో మార్కెట్ అభివృద్ధి పనులు వేగంగా పూర్తవుతాయని వారు అభిప్రాయపడ్డారు.

## సింగరేణి,చీఫ్ మెడికల్ ఆఫీసర్ గా పదోన్నతి పొందిన, డాక్టర్ కిరణ్ రాజ్ కు ఘన సన్మానం....



రామగుండం ( జనం రిపోర్టర్ ) : రామగుండం:ఏప్రిల్ 01. గోదావరిఖని సింగరేణి ఏరియా హాస్పిటల్ లో అడిషనల్ చీఫ్ మెడికల్ ఆఫీసర్ గా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ కిరణ్ రాజ్ కుమార్ సింగరేణి చీఫ్ మెడికల్ ఆఫీసర్ గా పదోన్నతి పొందారు.మంగళవారం గోదావరిఖని పట్టణంలోని సింగరేణి ఏరియాస్పత్రిలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో డాక్టర్ కిరణ్ రాజ్ కుమార్కి స్వీట్స్ తినిపించి, బొకే అందించి, శాలువతో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సన్మాన,కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు, ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి మధు, జాతీయ కార్యదర్శి కొంకటి లక్ష్మణ్ , రాష్ట్ర ఉపాధ్యక్షులు మైస రాజేష్ , కాంపల్లి సతీష్ , సింగరేణి ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ సలహాదారులు పులిమోహన్ , ఆలయ ఫౌండేషన్ సభ్యులు ఆర్నకొండ వెంకటేశ్వర్లు , తెలంగాణ అంబేద్కర్ భవన నిర్మాణ కమిటీ చారిటబుల్ ట్రస్ట్ వైస్ చైర్మన్ శనిగరపు రామస్వామి , ఎక్కిరాల రమేష్ , జక్కనపల్లి వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

## అంతర్గాం మండలంలోఉపాధి హామీ కూలీలను కలిసి, వారి సమస్యలను తెలుసుకొంటున్న మనాలి ఠాకూర్....



రామగుండం ( జనం రిపోర్టర్ ) : రామగుండం:ఏప్రిల్ 01. రామగుండం నియోజకవర్గం అంతర్గాం మండలంలో ఉపాధి హామీ కూలీలను కలిసి, వారి సమస్యలను తెలుసుకుని, కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరిస్తూ, వారికి పూర్తి స్థాయిలో అవగాహన కల్పించడం జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమాన్ని ప్రధాన లక్ష్యంగా పెట్టుకుని అనేక పథకాలను అమలు చేస్తోంది. ముఖ్యంగా, ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో పనుల కల్పన ద్వారా వేలాది మంది కుటుంబాలకు ఆర్థిక భద్రతను అందిస్తోంది.ఈ సందర్భంగా రామగుండం శాసనసభ్యులు మక్కాన్సింగ్ రాజ్ ఠాగూర్ నాయకత్వంలో అంతర్గాం మండలంలో చేపడుతున్న అభివృద్ధి పనులను కూలీలకు వివరించడం జరిగింది. ప్రాంతంలో రోడ్లు, తాగునీటి వసతి, డ్రైనేజీ వ్యవస్థ, విద్య, వైద్య రంగాల్లో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ, ఈ పనులు పూర్తయ్యే వరకు కృషి కొనసాగుతుందని తెలియజేశారు.కూలీలతో ముఖాముఖి చర్చ నిర్వహించి వారి అభిప్రాయాలు తెలుసుకుని, వారి కష్టాలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లేందుకు కట్టుబడి ఉన్నామని మనాలి ఠాకూర్ స్పష్టం చేశారు. ప్రజల అభ్యున్నతే తమ మొదటి లక్ష్యమని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి ఎల్లప్పుడూ అంకితభావంతో పని చేస్తుందని



తెలియజేశారు.కూలీల శ్రమను గుర్తించి, వారికి గ్లూకోస్ వాటర్ పంపిణీ చేయడం ద్వారా తమ ఆరోగ్యంపై శ్రద్ధ వహించడం జరిగింది. కూలీలు కూడా ఈ కార్యక్రమంపై హర్షం వ్యక్తం చేశారు. ప్రజల మధ్య నిత్యం ఉంటూ వారి సమస్యలను తెలుసుకోవడం, వాటికి పరిష్కారం కనుగొనడం కాంగ్రెస్ పార్టీ నిరంతరం కొనసాగిస్తూనే ఉంటుందని మనాలి ఠాకూర్ తెలియజేశారు.

## ఒక మంచి దైవ సేవకున్ని కోల్పోయిన క్రైస్తవులు

### ప్రవీణ్ మృతికి కారకులైన వారు ఎంతటి వారైనా కఠినంగా శిక్షించాలి

### పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతిని తారుమారు చేసేందుకు అధికారులు ప్రయత్నం




రేపల్లె ( జనం రిపోర్టర్ ) : రెండు తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన పాస్టర్ పగడాల ప్రవీణ్ మరణ వార్త పై బాపట్ల జిల్లా క్రైస్తవ సోదరులు స్పందించి ఆయన మృతికి ప్రగాఢ సంతాపమును తెలియజేశారు సోమవారం రాత్రి రేపల్లెలోని ఏఈఎంసి చర్చి వద్ద ఏ ఈ ఎల్ సి డెలికేట్ గుజ్జర్లమూడి ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ. ఈ మధ్యకాలంలో పాస్టర్లపై, క్రైస్తవులపై మతమార్పిడులు పేర్లతో దాళ్లను నిర్వహిస్తూ పైశాచిక ఆనందం పొందుతున్న వారిపై రాష్ట్ర ప్రభుత్వాలు కఠినమైన చర్యలు చేపట్టాలని కోరారు.ప్రతిరోజు నిర్వహించే సాయంత్రం లెంగ్త్ ప్రార్థన అనంతరం చర్చి ముందట ప్రవీణ్ ప్రగడాల మృతికి శ్రద్ధాంజలి ఘటించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాస్టర్లపై, చర్చలపై జరుగుతున్నటువంటి దాడులను వెంటనే నిలిపివేయాలని, అలా దాడులు చేసి ప్రజాస్వామ్య వ్యవస్థలో స్వేచ్ఛ హక్కును హరించటం మంచి విధానం కాదని ప్రభుత్వాలకు సూచించారుఏ ఈ ఎల్ సి చర్చి ట్రెజరర్ సరిగల అజయ్ మాట్లాడుతూ దైవ సేవకుడు అంటే ప్రజలకు దైవానికి మధ్య వారధిగా పనిచేసేవారని అన్నారు క్రైస్తవులను బెదిరించాలని ఇటువంటి అఘయిత్యాలు చేస్తే క్రైస్తవ లోకం చూస్తూ ఊరుకోదన్నారు మత చాంధస్తవాదులు తమ విధానాలను మార్చుకోవాలని సూచించారు ఈ సందర్భంగా క్రైస్తవులు క్యాండిల్స్ వెలిగించి ప్రవీణ్ పగడాల మృతికి శ్రద్ధాంజలి ఘటించారు ఏ ఈ ఎల్ సి సంఘ కాపరి పాస్టర్ పుట్ట అబ్రహం మాట్లాడుతూ కొంతమందికి క్రైస్తవుల పై దాడులు చేయడం ఒక ఫ్యాషన్ గా మారిందని దైవం వీరిని క్షమించదని తెలియజేశారు ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు సంగతులు పాల్గొన్నారు

## ఈనెల 12వ తేదీ శ్రీ గుండుపాటి అమ్మ అమ్మవారి తిరుణాల మహెూత్సవం



రేపల్లె , ( జనం రిపోర్టర్ ) : ఈనెల 12వ తేదీ మండలంలోని పేటేరు గ్రామంలో ఏం చేసిన శ్రీ గుండిపోటమ్మ అమ్మవారి తిరునాళ్ల మహెూత్సవం జరుగుతుందని ఆలయ కమిటీ సభ్యులు మంగళవారం తెలియజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాలుగో తేదీ అమ్మవారి చెట్టుకు పూత కార్యక్రమం ఉదయం నిర్వహించడం జరుగుతుందన్నారు తొమ్మిదో తేదీ నుండి మూడు రోజులు పాటు ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరుగుతాయని ఘట్టం ఊరేగింపు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు శ్రీ గుండి పాటమ్మ అమ్మవారికి 12వ తేదీ పంచామృతాలతోనూ వివిధ పలరసాలతోనూ అభిషేక కార్యక్రమం జరుగుతుందన్నారు అనంతరం సద్ది నైవేద్యం సంబరాలు జరుగుతాయి అన్నారు పసుపు పండ్లు ఊరేగింపుతో దేవాలయ ఆవరణలోకి ప్రవేశం జరుగుతుందన్నారు సాయంత్రం విద్యుత్ ప్రభలతో ఊరేగింపు చిరునాల మహెూత్సవం జరుగుతుందని కమిటీ సభ్యులు తెలియజేశారు

## మూగజీవాలకు తాగునీటికి ఇబ్బంది లేకుండా చర్యలు

### గ్రామాల్లో యుద్ధప్రాతిపదికన నీటి తొట్టెల ఏర్పాటు

### ఉపాధి హామీ పథకం అనుసంధానంతో నిర్మాణం

### ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, శాసనసభ్యులు తంగిరాల సౌమ్య



ఎన్టీఆర్ జిల్లా, నందిగామ, ఏప్రిల్ 1 : ( జనం రిపోర్టర్ ) : వేసవి ఎండల దృష్ట్యా మూగజీవాలకు తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని.. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా యుద్ధప్రాతిపదికన నీటి తొట్టెలు ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, ప్రభుత్వ విప్, స్థానిక శాసనసభ్యులు తంగిరాల సౌమ్య తెలిపారు. కలెక్టర్ లక్ష్మీశ, శాసనసభ్యులు తంగిరాల సౌమ్య మంగళవారం నందిగామ మండలం, ఐతవరం గ్రామంలో నీటి తొట్టె నిర్మాణానికి భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ ఇప్పటికే జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో 48 నీటి తొట్టెలను ఏర్పాటు చేయడం జరిగిందని.. మంగళవారం మరో 143 ఆవాసాల్లో తొట్టెల నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయన్నారు. వేసవి తాగునీటి కార్యాచరణలో భాగంగా గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ముఖ్యమైన పాయింట్ల వద్ద చలివేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని.. ఇదే విధంగా పశు సంపదకు తాగునీటికి ఇబ్బంది లేకుండా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం సహకారంతో నీటి తొట్టెలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఒక నీటి తొట్టె నిర్మాణానికి రూ. 33 వేలు మంజూరవుతుందన్నారు. జిల్లాలోని 780 ఆవాసాల్లోనూ నీటి తొట్టెల ఏర్పాటుకు స్థలాలను గుర్తించి, తక్షణమే ప్రతిపాదనలు పంపాలని అధికారులను ఆదేశించారు. వేసవి నేపథ్యంలో త్వరితగతిన తొట్టెల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ లక్ష్మీశ స్పష్టం చేశారు.కార్యక్రమంలో జిల్లా పశు సంవర్ధక అధికారి డా. ఎం.హనుమంతరావు, డ్వామా పీడీ ఎ.రాము, నందిగామ ఆర్డీవో కె.బాలకృష్ణ, స్థానిక అధికారులు తదితరులు పాల్గొన్నారు.(డీఐపీఆర్వో, ఐ అండ్ పీఆర్, ఎన్టీఆర్ జిల్లా వారి ద్వారా జారీ)



## ఛలో కదిరి విజయవంతం చేయండి - ముస్లిం ఐక్యవేధిక మడకశిర నియోజకవర్గ అధ్యక్షులు వసీమ్ బేగ్

మడకశిర ( జనం రిపోర్టర్ ) : మడకశిర పట్టణంలో మంగళవారం ముస్లిం ఐక్యవేధిక మడకశిర నియోజకవర్గ కమిటీ ఆధ్వర్యంలో పత్రికా విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ముస్లిం ఐక్యవేధిక మడకశిర నియోజకవర్గ అధ్యక్షులు వసీమ్ బేగ్ మాట్లాడుతూ ఈ నెల 3 వ తేదీన అనగా గురువారం రోజు కదిరి పట్టణంలో ని మున్సిపల్ కార్యాలయం ఎదుట ముస్లిం ఐక్యవేధిక రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో వక్ఫుసవరణబిల్లు కు వ్యతిరేకం గా నిర్వహించే శాంతియుత నిరసన కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ప్రతి బుధవారంప్రజా గ్రీవెన్స్

రెపల్లె ( జనం రిపోర్టర్ ) : రేపల్లె తెలుగుదేశం పార్టీ కార్యాలయం లో ప్రజా గ్రీవెన్స్...మన రాష్ట్ర రెవెన్యూ,రిజిస్ట్రేషన్స్ స్టాంప్స్ శాఖామాత్యులు అనగాని సత్యప్రసాద్‌లి ఆదేశానుసారం.. అనగాని శివ ప్రసాద్ సూచనలతోలినిర్వహించడం జరుగుతుందని పార్టీ కార్యాలయ.. నాయకులు తెలియజేశారు మంగళవారం వారు మాట్లాడుతూకూటమి ప్రభుత్వ పాలసీ లో భాగంగా ప్రతి బుధవారం ఉ" 10 గంటలనుండి మధ్యాహ్నం 1 గం " వరకులి రేపల్లె తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ప్రజా గ్రీవెన్స్‌లి జరుగుతుంది.ప్రజలు తమ సమస్యలను (అర్జీలను) లిఖిత పూర్వకంగా మంత్రిగారి దృష్టికి తీసుకువచ్చి పరిష్కారం పొందగలరు. అని తెలియజేశారు

## ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన ఏపీ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీ షా.



ఎన్టీఆర్ జిల్లా, నందిగామ,ఏప్రిల్ 01: ( జనం రిపోర్టర్ ) : చందర్లపాడు మండలం ముప్పాళ్ళ గ్రామంలో సోమవారం నాడు ఈనెల 5వ తారీకున రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన ఏపీ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య,ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీ షా.ఈనెల 5న ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు ముప్పాళ్ళ గ్రామానికి రానున్నారని. బాబు జగజ్జివన్ రావు జయంతి వేడుకల్లో సీఎం పాల్గొంటున్నారని తంగిరాల సౌమ్య పేర్కొన్నారు.ఈ సందర్భంగా



గ్రామంలో నిర్వహించే బహిరంగ సభకు స్థలాన్ని జిల్లా కలెక్టర్ లక్ష్మీసా మరియు కూటమినేతలతో కలసి పరిశీలించారు.చంద్రబాబు నాయుడు పర్యటన, బహిరంగ సభ ఏర్పాట్లపై అధికారులు స్థానిక నాయకులు ప్రజాప్రతినిధులతో చర్చించారు.గ్రామంలోని దేవాలయాలు, ఖాళీ స్థలాలను పరిశీలించారు.కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక నందిగామ నియోజకవర్గం మొదటిసారిగా చంద్రబాబు నాయుడు వస్తున్న తరుణంలో ఈ సభను విజయవంతం చేయాలని కోరారు.సీఎం చంద్రబాబు నాయుడు సభ గ్రామంలో ఎక్కడ పెడితే బాగుంటుందో అని కలెక్టర్ లక్ష్మిశ కూటమినేతలతో కలసి ఈరోజు గ్రామ సమీపంలో భూములను పరిశీలించామని ఆమె తెలిపారు.

## రాష్ట్రంలో పండుగ వాతావరణంలో పింఛన్ల పంపిణీ

### పింఛనుదారులకు 'సాంకేతిక' భరోసా

### లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పంపిణీ ఏపీ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



ఎన్టీఆర్ జిల్లా, చందర్లపాడు, ఏప్రిల్ 01: ( జనం రిపోర్టర్ ) : రాష్ట్రవ్యాప్తంగా పింఛన్ల పంపిణీ పండుగ మొదలైంది. ఒకటో తేదీ రావడంతో లాల్ బహుదూర్ కెనాల్ ప్రాజెక్టు కమిటీ చైర్మన్ కోట వీరబాబు మరియు సచివాలయ సిబ్బంది తో కలసి లబ్ధిదారుల ఇంటింటికీ వెళ్లి పింఛన్లు పంపిణీ చేసిన ఏపీ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య.ఏపీ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య, లాల్ బహుదూర్ కెనాల్ ప్రాజెక్టు కమిటీ చైర్మన్ కోట వీరబాబు మరియు కూటమి నేతలతో కలసి ఎన్టీఆర్ జిల్లా, చందర్లపాడు మండలం,పాటైంపాడు లో అర్హులకు ఎన్టీఆర్ భరోసా పింఛన్లను పంపిణీ చేసారు. అనంతరం గోకులం షెడ్ల ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, "రాష్ట్రంలో పేదలు ఉండకూడదనే ఉద్దేశంతో ప్రభుత్వానికి ఇబ్బందులు ఉన్నా సరే సూపర్ సిక్స్ పథకాల్లో భాగంగా ఒక్కొక్కటిని అమలు చేసుకుంటూ వస్తున్నామన్నారు. దేశంలోనే అత్యధిక పింఛన్లను మన ఆంధ్రప్రదేశ్?లో ఇస్తున్నాం అని గుర్తు చేసారు. అదే విధంగా



వితంతువులైన మహిళలకు సకాలంలో పింఛన్లను అందించే ప్రభుత్వం ఈ కూటమి ప్రభుత్వం అన్నారు. గతంలో ఈ పరిస్థితి లేదని, పింఛన్ల కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఉండేదన్నారు. కానీ నేడు కూటమి ప్రభుత్వ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వంలో ప్రభుత్వ సేవలు అందరికీ అందిస్తున్నాం" అని తెలిపారు.

## రాష్ట్రంలో పండుగ వాతావరణంలో పింఛన్ల పంపిణీ

## పింఛనుదారులకు 'సాంకేతిక' భరోసా

## లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పంపిణీ ఏపీ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య.



, ఎన్టీఆర్ జిల్లా, నందిగామ,ఏప్రిల్ 01: ( జనం రిపోర్టర్ ): రాష్ట్రవ్యాప్తంగా పింఛన్ల పంపిణీ పండుగ మొదలైంది. ఒకటో తేదీ రావడంతో జిల్లా కలెక్టర్ లక్ష్మీ షా తో మరియు సచివాలయ సిబ్బంది తో కలసి లబ్ధిదారుల ఇంటింటికీ వెళ్లి పింఛన్లు పంపిణీ చేసిన ఏపీ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య.ఏపీ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య,ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీ షా మరియు కూటమి నేతలతో కలసి ఎన్టీఆర్ జిల్లా నందిగామ మండలం ఐతవరంలో అర్హులకు ఎన్టీఆర్ భరోసా పింఛన్లను పంపిణీ చేసారు. అనంతరం గోకులం



షెడ్ల కు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, "రాష్ట్రంలో పేదలు ఉండకూడదనే ఉద్దేశంతో ప్రభుత్వానికి ఇబ్బందులు ఉన్నా సరే సూపర్ సిక్స్ పథకాల్లో భాగంగా ఒక్కొక్కటిని అమలు చేసుకుంటూ వస్తున్నామన్నారు. దేశంలోనే అత్యధిక పింఛన్లను మన ఆంధ్రప్రదేశ్?లో ఇస్తున్నాం అని గుర్తు చేసారు. అదే విధంగ్గా వితంతువులైన మహిళలకు సకాలంలో పింఛన్లను అందించే ప్రభుత్వం ఈ కూటమి ప్రభుత్వం అన్నారు. గతంలో ఈ పరిస్థితి లేదని, పింఛన్ల కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఉండేదన్నారు. కానీ నేడు కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వంలో ప్రభుత్వ సేవలు అందరికీ అందిస్తున్నాం" అని తెలిపారు.

# ఏబీవీపీ నాయకుల అక్రమ అరెస్టులు



అమరచింత వనపర్తి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 1 ( జనం రిపోర్టర్ ) : అక్రమ అరెస్టులకు భయపడేది లేదని ఏబీవీపీ నాయకులు సాయి కుమార్, రాజేష్ అన్నారు. హెచ్ సి యు భూములను కాపాడాలని ఏబీవీపీ నాయకులు డిమాండ్ చేశారు.రాష్ట్రవ్యాప్తంగా ఏబీవీపీ నాయకులు అక్రమ అరెస్టులు కొనసాగుతున్నాయి.ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన చేస్తామని భయంతో ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమ అరెస్టులను చేస్తున్నారు.రాష్ట్ర ప్రభుత్వం అక్రమంగా ఆక్రమించిన 400 ఎకరాల హెచ్ సి యు భూముల విషయంలో జోక్యం చేసుకోవాలి.వారం రోజులుగా గవర్నర్ అపాయింట్మెంట్ కోసం ప్రయత్నిస్తున్న విద్యార్థుల గోడు వినని గవర్నర్. విద్యార్థులపై పోలీసుల దాడి, యూనివర్సిటీలోకి జె సి బిలతో చొరబడి విద్యార్థులను జీవరాశులను భయభ్రాంతులకు గురిచేయటం అమానుష చర్యాని సాయికుమార్ అన్నారు.400 ఎకరాల భూముల అన్యాక్రాంతం విషయంలో విచారణకు ఆదేశించి జీవరాశులను, యూనివర్సిటీ భూములను కాపాడాలని డిమాండ్ చేశారు.

# ఎస్ఎఫ్ఐ నాయకుల ముందస్తు అరెస్టు



అమరచింత వనపర్తి జిల్లా ప్రతినిధి ( జనం రిపోర్టర్ ) : అమరచింత మండలకేంద్రం లో ఎస్ఎఫ్ఐ నాయకులను పోలీసులు అరెస్టు చేయడంసిగ్గు చేటని ఎస్ ఎఫ్ ఐ ఉపాధ్యక్షులు రాఘవ అన్నారు . హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ (హెచ్ సి యు)400 ఎకరాల భూమి అమ్మకాలను ఆపాలని ఎస్ఎఫ్ఐ సంఘం పోరాడుతుంటే వనపర్తి జిల్లా అమరచింత మండలంలో ఎస్ఎఫ్ఐ వనపర్తి జిల్లా అధ్యక్షులు కె రాఘవ, రమేష్ ను ఉదయం ఆరు గంటలకి అమరచింత పోలీస్ స్టేషన్ ముందస్తు అరెస్టు చేసి తరలించడం జరిగింది. ఈ ముందస్తు అరెస్టు ఎస్ఎఫ్ఐ అమరచింత మండల కమిటీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు.

# అక్రమ అరెస్టులు సరికాదు సిపిఎం



అమరచింత వనపర్తి జిల్లా ప్రతినిధి ( జనం రిపోర్టర్ ) : హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ(హెచ్ సి యు). లోని 400 ఎకరాల భూములను తెలంగాణ ప్రభుత్వం వేలం వేయడం ప్రైవేట్ సంస్థలకు అప్పగించడంను నిరసిస్తూ నేడు ఛలో హెచ్సీయూ పిలుపునివ్వడంతో. అమరచింతలో మంగళవారం సిపిఎం జిల్లానాయకులు. ఆర్ ఎన్ రమేష్ ఎస్ అజయ్ లను పోలీసులు అరెస్టు చేయడాన్ని వారు తీవ్రంగా ఖండించారు. . ఈ భూములు హెచ్సియు పరిధిలోకి రావని ప్రభుత్వ వాదన , హెచ్ సి యు రిజిస్టర్ ఇంకా సర్వే పూర్తి చేసి హద్దులు ఏర్పాటు చేయలేదని.ఇవిదంగా రెండు వాదనలు వస్తున్న తరుణంలో. 400 ఎకరాల యూనివర్సిటీ భూములను కార్పొరేట్ సంస్థలకు ధారదత్తం చేయడాన్ని సిపిఎం తీవ్రంగా ఖండిస్తున్నదని అన్నారు. కాంగ్రెస్ ప్రజా పాలన అంటే ప్రజాస్వామ్యాన్ని రక్షించాల్సింది పోయి గత కెసిఆర్ పాలన తీరుగానే విద్యార్థులపై లాఠీచార్జీలు అక్రమ అరెస్టులను చేయటం ఏంటని ఈ సందర్భంగా ప్రశ్నించారు. ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కులపై నిర్బంధం సరికాదని సందర్భంగా వారు హితవు పలికారు. ఇప్పటికైనా కాంగ్రెస్ తెలంగాణ ప్రభుత్వం ఈ భూముల పై పునరాలోచించి. భూములను వేలం వేసి కార్పోరేట్లకు అప్పనంగా అప్పగించే విధానానికి స్వస్తి చెప్పి ప్రభుత్వ భూములను కాపాడాలని అన్నారు.

## గ్రామం జయగిరిలో

## సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం పోరెడ్డి మహేందర్ రెడ్డి





హసన్ పర్తి మండలం ( జనం రిపోర్టర్ ): వర్ధన్నపేట నియోజకవర్గం ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఆదేశాల మేరకు హసన్ పర్తి మండల పరిధిలోని జయగిరి గ్రామంలో ఈరోజు తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టసాత్మకంగా చేపట్టిన సన్నం బియ్యం కార్యక్రమాన్ని ప్రారంభించిన మండల పార్టీ అధ్యక్షుడు పోరేటి మహేందర్ రెడ్డి, మరియు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తంగేళ్లపల్లి తిరుపతి, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రామంచ ప్రభాకర్ సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించి అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి పేదవారి ఇంటికి సన్నబియ్యం చేరాలన్న గొప్ప సంకల్పంతో చారిత్రాత్మక పథకానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శ్రీకారం చుట్టారు ఉగాది,రంజాన్ పండుగల శుభసందర్భంగా పేదవారికి ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా సన్నబియ్యం అందించడం జరిగిందిపేదవారికి పట్టెడన్నం పెట్టాలన్న గొప్ప ఆలోచనతో సన్నబియ్యం పథకాన్ని సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. రాష్ట్రంలోని 3 కోట్ల 10 లక్షల మందికి ఆరు కిలోల సన్నబియ్యం అందజేస్తు అందుకు ఎన్ని వేల కోట్ల రూపాయలు ఖర్చయినా ప్రభుత్వం భరిస్తుంది అన్నారువర్ధన్నపేట నియోజకవర్గ వ్యాప్తంగా సుమారు 2,70,148 మంది ప్రజలకు ఆరు కిలోల చొప్పున సన్న బియ్యం అందిస్తున్నట్టు ఏ ప్రభుత్వాలున్నా ఈ సన్న బియ్యం పథకాన్ని రద్దు చేయలేరు. ఇది చరిత్రలో శాశ్వతంగా నిలిచిపోయే పథకం. పేదవారి గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోవాలన్న సంకల్పంతో ఈ పథకాన్ని ప్రారంభిస్తున్నామన్నారుపేదలు దొడ్డు బియ్యం తినలేరు.పీడీఎస్ బియ్యాన్ని మిల్లర్లు,దళారులు సైక్లింగ్ చేస్తున్నారు.ఈ నేపథ్యంలోనే ప్రతి పేదవారి ఇంట ప్రతిరోజూ పండుగ జరగాలన్న ఆలోచనతో, పేద వారి కడుపు నింపాలన్న లక్ష్యంతో సన్నబియ్యం పంపిణీ ప్రారంభించాం.ఈ గడ్డ మీద నుంచి ప్రారంభించిన పథకాన్ని పౌర సరఫరాల శాఖ ద్వారా పకడ్బందీగా అమలు చేసి పేదవారికి అండగా ఉంటాము అన్నారుదేశంలోనే అత్యధికంగా వడ్లను పండించిన రాష్ట్రంగా తెలంగాణ చరిత్రలో నిలిచింది. ఈసారి యాసంగిలో కూడా అత్యధికంగా దిగుబడి వచ్చే పరిస్థితి ఉంది.రైతుల శ్రమ ఎక్కడికీ పోదు.ప్రభుత్వం ఏర్పడిన 10 నెలల్లో 25 లక్షల మంది రైతులకు 21 వేల కోట్ల మేరకు రుణమాఫీ చేశాం. మొదట్లోనే 7,625 కోట్ల మేరకు రైతు భరోసా చెల్లించాం. రైతు భరోసా 10 వేల నుంచి 12 వేలకు పెంచిన గొప్ప ప్రజా ప్రభుత్వం అన్నారురైతులు పండించిన ప్రతి చివరి గింజా ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది. సన్నవడ్లు పండిస్తే 500 బోనస్ ఇస్తామని రైతులను ప్రోత్సాహకాలు అందిస్తున్న గొప్ప ప్రభుత్వం మన ప్రజా ప్రభుత్వం అన్నారు అనంతరం కాంగ్రెస్ నాయకులు ఒకరికొకరు స్వీట్లు తినిపించుకుంటూ సంబరాలు చేసుకున్నారు ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మార్కెట్ డైరెక్టర్ పల్లె దయాకర్, రేణు కుంట్ల అశోక్, పంజాల పరమేశ్వర్ గౌడ్, పంజాల సాంబరాజు గౌడ్, కొత్తకొండ వెంకటేష్ గౌడ్, తోపేలరమేష్,పాగుల రాజుకుమార్,డీలర్ మధు, రేనుకుంట్ల దయాకర్, జనగాని రమేష్, పిట్టల రాజ్ కుమార్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ ప్రభుత్వంలోనే పేదవారికి కడుపునిండా తిండి



హసన్ పర్తి మండలం ( జనం రిపోర్టర్ ): ఈరోజు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలలో భాగంగా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం చేపట్టడం వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఆదేశాల మేరకు హసన్ పర్తి ఎమ్మార్వో చల్ల ప్రసాద్, పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగింది ఈ కార్యక్రమం లోకార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్ 66వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు



కిరణ్,మాజీ జడ్పిటిసి వింజమూరు వెంకటేశ్వర్లు, మాజీ మార్కెట్ డైరెక్టర్ వీసం సురేందర్ రెడ్డి, మాజీ ఎర్రగట్టు గుట్ట చైర్మన్ జన్ను రవీందర్, మాజీ ఉపసర్పంచ్ దేవస్థానం చైర్మన్ బల్సుకురి శ్రీనివాస్,మాజీ ఉపసర్పంచ్ గొర్రె రమేష్, మాజీ జడ్పిటిసి పోతురాజు ప్రభాకర్, సీనియర్ నాయకులు బాక్సింగ్ నరసింహారావు, మాజీ దేవస్థానం డైరెక్టర్ పెద్దమ్మ సురేష్, మధు, మురళి, జన్ను రమేష్, సీనియర్ నాయకులు బోడ కిషోర్,మేకల ఆనంద్, గరిగ రాజు,మరియు 66వ డివిజన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తాళ్ల మధు, తదితరులు పాల్గొన్నారు

# హెచ్ సియు భూముల అమ్మకాన్ని వెంటనే ఆపాలి

# ప్రభుత్వ అక్రమ అరెస్టులను ఖండించండి.

# సీపీఐ (ఎం) జిల్లా కార్యదర్శి జి ప్రభాకర్ రెడ్డి



హసన్ పర్తి మండలం ( జనం రిపోర్టర్ ) : హసన్ పర్తి:హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థుల మీద,ఎస్ఎఫ్ఐ విద్యార్థి యూనియన్ నాయకుల మీద పోలీసుల నిర్బంధాన్ని ఆపాలని హెచ్ సి యు భూముల వేలంపాటంను విరమించుకోవాలని సీపీఐ (ఎం) హనుమకొండ జిల్లా కార్యదర్శి జి ప్రభాకర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం హసన్ పర్తి మండల కేంద్రంలోని మహాలక్ష్మి ఫంక్షన్ హాల్ లో సీపీఐ (ఎం) మండల కమిటీ సమావేశం మంద సుచందర్ అధ్యక్షతన జరిగింది ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి జి. ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ హెచ్.సీ. యు భూముల రక్షణ కోసం సీపీఐ (ఎం) పార్టీ ఆధ్వర్యంలో హెచ్ సి యు గేటు ముందు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహిస్తున్న ధర్నాకు వెళ్లకుండా ముందస్తుగా సిపిఐ (ఎం) పార్టీ నాయకత్వాన్ని రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడికక్కడ అక్రమంగా అరెస్టు చేయడాన్ని అన్ని వర్గాల ప్రజలు, ప్రజాస్వామ్యవాదులు ఖండించాలని ఆయన కోరారు.తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా పోరాటాల మీద, నాయకుల మీద నిర్బంధం పెరిగిందని వారు విమర్శించారు. గతంలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ వారు అనేక మాయ మాటలు చెప్పారని ఇప్పుడు అధికారం చేపట్టాక గత ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు ఈ ప్రభుత్వం అనుసరిస్తుందని విమర్శించారు.తమ ప్రభుత్వ మనుగడ కోసం ప్రభుత్వ భూములను అమ్ముకోవడమెట్లా కరెక్ట్ అని ప్రశ్నించారు. 400 ఎకరాల సెంట్రల్ యూనివర్సిటీ భూమిని అమ్మకానికి పెట్టే ప్రయత్నాలను ప్రభుత్వము ఇప్పటికైనా విరమించుకోవాలని డిమాండ్ చేశారు. విశ్వవిద్యాలయాలను, విద్యా వ్యవస్థను బలోపేతం చేయవలసిన దశలో రాష్ట్ర ప్రభుత్వం ఇందుకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నదని అన్నారు. యూనివర్సిటీకి చెందిన 400 ఎకరాల భూమిని ప్రభుత్వం వెనక్కు తీసుకొని అమ్మకానికి పెట్టిందని ఇప్పటికైనా విశ్వవిద్యాలయానికి కేటాయించిన భూమిని అమ్మకానికి పెట్టవద్దని, యూనివర్సిటీ అభివృద్ధికే వినియోగించాలని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ స్టూడెంట్స్ యూనియన్ ఎస్ఎఫ్ఐ నాయకత్వంలో గత కొద్ది రోజులుగా విద్యార్థులు పోరాడుతున్నారని అన్నారు. ఉన్నట్టుండి నిన్న పెద్ద ఎత్తున పోలీసులు హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ తూర్పు క్యాంపస్‌లోకి బుల్డోజర్లతో ప్రవేశించడాన్ని , ప్రభుత్వం ఎంపిక చేసిన 400 ఎకరాల స్థలం దాటి తూర్పు క్యాంపస్ స్థలంలో కూడా చదును చేయడాన్ని ఖండిస్తున్నామని అన్నారు. అమ్మొద్దని ప్రశ్నిస్తున్నా విద్యార్థులను అరెస్టు చేయడం, పోలీస్ స్టేషన్లల్లో నిర్బంధించారని పైగా మరోసారి ఆందోళన చేయబోమని అంగీకరిస్తూ వీడియో చేస్తేనే విడుదల చేస్తామని ఒత్తిడి చేయడం ఇది అభ్యంతరకరం, అప్రజాస్వామికమని దీనిని అందరూ ఖండించాలని అన్నారు. ప్రజాస్వామ్య పునరుద్ధరణ తన ఏడవ గ్యారెంటీగా ప్రకటించిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇంత అప్రజాస్వామికంగా వ్యవహరించడాన్ని ఖండిస్తున్నామని, భూముల అమ్మకం ప్రయత్నాలను విరమించాలని, విద్యార్థుల మీద కేసులు ఉపసంహరించకోవాలని, తక్షణం అరెస్టు చేసిన విద్యార్థులను పార్టీ శ్రేణులను విడిచిపెట్టాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ ( ఎం) జిల్లా కమిటీ సభ్యులు రాగుల రమేష్ మండల కార్యదర్శి గుమ్మడి రాజుల రాములు మండల కమిటీ సభ్యులు పుల్ల అశోక్, వేలు సుమన్, రజిత, డి రమేష్,జూకంటి పద్మ,ఎన్. మౌనిక, సమ్మక్క, శ్రీవాణి తదితరులు పాల్గొన్నారు.

## ఎండల తీవ్రత వల్ల

## సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు పని వేళలు మార్చాలి....

### బి.అశోక్. రాష్ట్ర ఉపాధ్యక్షులు. ఎస్ సి సి డబ్ల్యూ యు - ఐఎఫ్టియు...



రామగుండం: ( జనం రిపోర్టర్ ) : రామగుండం:ఏప్రిల్ 01.మంగళవారం 8వ. కాలనీ ఆర్ జీ టు డివిజన్ జీఎం ఆఫీసులో డీజీఎం పర్సనల్ మేనేజర్ అనిల్ కుమార్కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఐఎఫ్టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు బి. అశోక్. మాట్లాడుతూ.. పెరుగుతున్న ఎండల మూలంగా సింగరేణి కాంట్రాక్టు కార్మికులు అనేక ఇబ్బందులకు గురి అవుతున్నారని, అలాగే రోజు రోజుకు అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతుండగా సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులు వడదెబ్బకు గురి అవుతూ, అనారోగ్యాలకు పాలవుతున్నారని ప్రతి సంవత్సరం మాదిరిగానే వేసవి కాలంలో సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఐఎఫ్టియు చేస్తున్న విజ్ఞప్తి మేరకు అన్ని కాంట్రాక్ట్ సెక్షన్ లో సివిక్ తోటమాలి నర్సరీ సెక్షన్లలో తమరు మార్చుడం జరిగిందని, ఈ విషయం సానుకూల పరిశీలన చేసి ఈ సంవత్సరం కూడా ఎండలను దృష్టిలో పెట్టుకొని ప్రతి సంవత్సరం మాదిరిగానే ఉదయం 6 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పనివేళలు మార్చాలన్నారు.అదే విధంగా డిపార్ట్మెంట్లల్లో, గనులలో పనిచేస్తున్న అన్ని విభాగాల కాంట్రాక్ట్ కార్మికుల అందర్నీ ఓబి వర్కర్లకు, ప్రైవేటు సెక్యూరిటీ గార్డు లకు ,వాహన డ్రైవర్లకు, అన్ని సెక్షన్లకు సివిక్, హౌస్ కీపింగ్ తోటమాలి, నర్సరీ, వర్క్ షాప్, స్టోర్ ,సివిల్ తదితర సెక్షన్లలో పని చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులందరికీ మజ్జిగ ప్యాకెట్, ఓ ఆర్ ఎస్ పాకెట్లు అందజేసే విధంగా తగు చర్యలు చేపట్టాలని ఆర్ జి టు అధికారులకు విజ్ఞప్తి చేశారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో ఎస్ సి సీ డబ్ల్యూ యు - ఐఎఫ్టీయు రామగుండం రీజియన్ అధ్యక్షురాలు డి బుచ్చమ్మ, ఎం రామ, ఆర్ లక్ష్మి ,లావణ్య తదితరులు పాల్గొన్నారు.

## అంతర్గాం మండలంలోఉపాధి హామీ కూలీలను కలిసి, వారి సమస్యలను తెలుసుకొంటున్న మనాలి ఠాకూర్....



రామగుండం ( జనం రిపోర్టర్ ) : రామగుండం:ఏప్రిల్ 01. రామగుండం నియోజకవర్గం అంతర్గాం మండలంలో ఉపాధి హామీ కూలీలను కలిసి, వారి సమస్యలను తెలుసుకుని, కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరిస్తూ, వారికి పూర్తి స్థాయిలో అవగాహన కల్పించడం జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమాన్ని ప్రధాన లక్ష్యంగా పెట్టుకుని అనేక పథకాలను అమలు



చేస్తోంది. ముఖ్యంగా, ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో పనుల కల్పన ద్వారా వేలాది





మంది కుటుంబాలకు ఆర్థిక భద్రతను అందిస్తోంది.ఈ సందర్భంగా రామగుండం శాసనసభ్యులు మక్కాన్సింగ్ రాజ్ ఠాగూర్ నాయకత్వంలో అంతర్గాం మండలంలో చేపడుతున్న అభివృద్ధి పనులను కూలీలకు వివరించడం జరిగింది. ప్రాంతంలో రోడ్లు, తాగునీటి వసతి, డ్రైనేజీ వ్యవస్థ, విద్య, వైద్య రంగాల్లో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ, ఈ పనులు పూర్తయ్యే వరకు కృషి కొనసాగుతుందని తెలియజేశారు.కూలీలతో ముఖాముఖి చర్చ నిర్వహించి వారి అభిప్రాయాలు తెలుసుకుని, వారి కష్టాలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లేందుకు కట్టుబడి ఉన్నామని మనాలి ఠాకూర్ స్పష్టం చేశారు. ప్రజల అభ్యున్నతే తమ మొదటి లక్ష్యమని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి ఎల్లప్పుడూ అంకితభావంతో పని చేస్తుందని తెలియజేశారు.కూలీల శ్రమను గుర్తించి, వారికి గ్లూకోస్ వాటర్ పంపిణీ చేయడం ద్వారా తమ ఆరోగ్యంపై శ్రద్ధ వహించడం జరిగింది. కూలీలు కూడా ఈ కార్యక్రమంపై హర్షం వ్యక్తం చేశారు. ప్రజల మధ్య నిత్యం ఉంటూ వారి సమస్యలను తెలుసుకోవడం, వాటికి పరిష్కారం కనుగొనడం కాంగ్రెస్ పార్టీ నిరంతరం కొనసాగిస్తూనే ఉంటుందని మనాలి ఠాకూర్ తెలియజేశారు.

## బాజీ సాహెబ్ ను సన్మానించిన: ఫ్రూట్స్ కూరగాయల మార్కెట్ కమిటీ సభ్యులు



పొన్నూరు ( జనం రిపోర్టర్ ) : పొన్నూరు బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్నికైన షేక్ బాజీ సాహెబ్ ను మంగళవారం పొన్నూరు కూరగాయల మార్కెట్ ,ఫ్రూట్ మార్కెట్ కమిటీ సభ్యులు స్థానిక షాదీఖానా ఘనంగా సన్మానించారు.ఒక విలేకరిగా మొదలైన సాహెబ్ ప్రయాణం అంచలంచెలుగా ఎదుగుతూ బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా ఎన్నికవ్వడం చాలా సంతోషమైన విషయం బాజీ రానున్న రోజుల్లో మరి ఉన్నతమైన పదవులు తీసుకొని సమాజ అభివృద్ధికి దోహదపడాలని పలువురు ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పొన్నూరు నియోజకవర్గ మైనారిటీ సెల్ అధ్యక్షులు పఠాన్ ఫిరోజ్ ఖాన్ , పొన్నూరు కూరగాయల మార్కెట్ సభ్యులు నజీర్, శ్రీనివాస్ ఫ్రూట్స్ మార్కెట్ కమిటీ సభ్యులు పఠాన్ సుభాని తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు షేక్ అహ్మద్ ఖాన్ తెలుగుదేశంపార్టీ మైనార్టీ నాయకులు జానీ బేగ్, ఖదీర్, పొన్నూరు అంజుమన్ కమిటీ డైరెక్టర్ పఠాన్ ఫైజుల్ల ఖాన్ (పండు )కూరగాయల మార్కెట్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు..





## ప్లాస్టిక్ కవర్ల వాడకంపై రూ. 2 వేలు జరిమానా.

పొన్నూరు ఏప్రిల్ 1 జనం రిపోర్టర్:గుంటూరు జిల్లా, పొన్నూరు పట్టణంలో మంగళవారం మున్సిపల్ కమిషనర్ రమేష్ బాబు, శానిటరీ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ తో కలిసి దుకాణాలను తనిఖీ చేశారు. రేపల్లె బస్టాండ్ పండు టీ స్టాల్ లో నిషేధించబడిన ప్లాస్టిక్ కవర్లు వాడకాన్ని గుర్తించారు. టీ స్టాల్ యజమానికి రూ. 2వేలు జరిమానా ను విధించారు. ఆంధ్రప్రదేశ్ ప్రజా ఆరోగ్య చట్టం 1965 అనుసరించి ప్లాస్టిక్ కవర్లు అమ్మిన, వాడిన జరిమానాలు తప్పవని కమిషనర్ హెచ్చరించారు..

## ఉచిత ఫిజియోథెరపీని సద్వినియోగం చేసుకోవాలి. డాక్టర్ ప్రియదర్శిని





గుంటూరు జిల్లా ( జనం రిపోర్టర్ ) : పొన్నూరు మండలం భవిత కేంద్రంలో మంగళవారం ఫిజియోథెరపీ క్యాంపు జరిగింది. ఈ క్యాంపులో డాక్టర్ ప్రియదర్శిని పాల్గొని చిన్నారులకు ప్రత్యేక ఫిజియోథెరపీని చేశారు .అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న ఉచిత ఫిజియోథెరపీ క్యాంపులను సద్వినియోగం చేసుకొని చిన్నారులు ఆరోగ్యంగా ఉండాలని ఉండాలని సూచించారు. క్రమం తప్పకుండా ప్రతి మంగళవారం ఫిజియోథెరపీ క్యాంపుకు చిన్నారులను తీసుకురావాలని కోరారు. ఫిజియోథెరపీ వల్ల అంగవైకల్యం దూరం అవుతుందని సూచించారు. కార్యక్రమంలో భవిత కేంద్రం ఉపాధ్యాయురాలు బి విజయ కుమారి సిబ్బంది పాల్గొన్నారు.

# మడకశిర కూటమి ప్రభుత్వం ఏజీపి న్యాయవాది గా గోవిందప్ప



మడకశిర (జనం రిపోర్టర్) : ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం తరపున మడకశిర నియోజకవర్గంలో ఉన్నటువంటి ప్రభుత్వ కేసులను వాదించడానికి ప్రభుత్వం న్యాయవాది గోవిందప్ప కు అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ గా ప్రభుత్వం నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది , ఈ సందర్భంగా న్యాయవాది గోవిందప్ప మాట్లాడుతూ ప్రభుత్వం అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ గా నియమితులు కావడానికి ఈ అవకాశం ఇచ్చిన టీటీడి బోర్డు మెంబర్ , ఎమ్మెల్యే ఎంఎస్ రాజు , మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి లకు నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు . న్యాయవాది గోవిందప్ప తెలిపారు. నియోజకవర్గ ప్రజలు న్యాయవాది గోవిందప్ప కు శుభాకాంక్షలు తెలియజేశారు

# శ్రీ కోదండ రామాలయంలో మహా కుంభాభిషేక మహోత్సవం..



పొన్నూరు (జనం రిపోర్టర్) :గుంటూరు జిల్లా పొన్నూరు పట్టణంలోని తెలగ పాలెం వద్ద వేంచేసి ఉన్న శ్రీ కొందండ రామాలయం లో మార్చి నెల 31 నుండి ఈనెల 4వ తేదీ వరకు మహా కుంభాభిషేకం మహోత్సవ కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. మంగళవారం మహా కుంభాభిషేకం లో భాగంగా స్వామివార్లకువిశ్వక్సేన పూజ , తీర్థ సంగ్రహణము తదితర పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ పూజా కార్యక్రమాలలో పాల్గొని ప్రత్యేక పూజలు చేసి స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

# మహనీయుల జయంతి ఉత్సవాలకు సహకరించండి...

**గోదావరిఖని వన్ టౌన్ సీఐ (ఎస్ హెచ్ ఓ) ఇంద్రసేనారెడ్డి కి వినతి పత్రం అందజేత....**




రామగుండం:(జనం రిపోర్టర్) :రామగుండం:ఏప్రిల్ 01. గోదావరిఖని పట్టణంలో ఏప్రిల్ 5వ. తేదీ నుండి 14వ. తేదీ వరకు నిర్వహించే మహనీయుల జయంతి ఉత్సవాలకు సహకరించవలసిందిగా కోరుతూ, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో మంగళవారం గోదావరిఖని వన్ టౌన్ సిఐ (స్టేషన్ హౌస్ ఆఫీసర్) ఇంద్రసేనారెడ్డి కి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఏప్రిల్ 5న. భారత మాజీ ఉప ప్రధాని దివంగత బాబు జగ్జీవన్ రామ్ జయంతి, గోదావరిఖని పట్టణంలోని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ముందు నిర్వహించడం జరుగుతుంది, ఏప్రిల్ 11న. మహాత్మ జ్యోతిరావు జయంతి, రాజేష్ థియేటర్ వద్ద గల జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద నిర్వహించడం జరుగుతుంది, ఏప్రిల్ 14న. రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ఆఫీస్ ముందు గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు, శాంతిభద్రతల పరిరక్షణ కోసం ముందస్తుగా సమాచారం ఇచ్చే నిమిత్తం, సిఐ కి అందజేసిన వినతిపత్రంలో తెలపడం జరిగింది. మహనీయుల జయంతోత్సవాల సందర్భంగా శాంతి భద్రతల పరిరక్షణ కోసం ముందుగా సమాచారం ఇవ్వాలన్న సదుద్దేశంతో గోదావరిఖని వన్ టౌన్ సిఐ ఇంద్రసేనారెడ్డి కి సమాచారం నిమిత్తం వినతిపత్రం జరిగింది, (వారి సూచన వరకు గోదావరిఖని వన్ ఎస్సై, ఎల్. భూమయ్య కి అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు, బొంకూరి మధు, రాష్ట్ర ఉపాధ్యక్షులు మైసరాజేష్ , కాంపల్లి సతీష్ ఉన్నారు.

# ముస్లిం ఐక్యవేదిక మడకశిర పట్టణ అధ్యక్షుడు గా షైక్ జబిఉల్లా




మడకశిర (జనం రిపోర్టర్) :ముస్లిం ఐక్యవేధిక మడకశిర పట్టణ అధ్యక్షుడు గా షైక్ జబీ ఉల్లా ను నియమించినట్లు ముస్లిం ఐక్యవేధిక రాష్ట్ర అధికార ప్రతినిధి ఖలీల్ సయ్యద్ రాష్ట్ర అధ్యక్షుడు జాఫర్ అలీ మరియు జిల్లా అధ్యక్షుడు గోస్ ఖాన్ మడకశిర నియోజకవర్గ అధ్యక్షుడు వసీమ్ బేగ్ తెలిపారు ఈ సందర్భంగా జబీ ఉల్లా మాట్లాడుతూ ముస్లిం మైనారిటీల యొక్క హక్కుల కోసం నిరంతరం కృషి చేస్తూ వారి సమస్యలపై పోరాటం చేయటానికి సిద్ధంగా ఉన్నాను అని తెలిపారు నన్ను పట్టణ అధ్యక్షుడు గా నియమించిన రాష్ట్ర జిల్లా కార్యవర్గాన్ని మరియు నియోజకవర్గ కార్యవర్గాన్ని ధన్యవాదాలు తెలిపారు

# పేదవాడి కంచంలో సన్నమెతుకులు నేటి నుంచి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష్యం



హసన్ పర్తి మండలం (జనం రిపోర్టర్) : వరంగల్ నగర పరిధిలోని 65 డివిజన్ఎల్లాపూర్ ప్రభుత్వం ప్రతిష్టసాత్మకంగా చేపట్టిన సన్నం బియ్యం కార్యక్రమాన్ని ప్రారంభించిన గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నేదునూరి సునీల్ మాట్లాడుతూరాష్ట్రంలోని ప్రతి పేదవారి ఇంటికి సన్నబియ్యం చేరాలన్న గొప్ప సంకల్పంతో చారిత్రాత్మక పథకానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శ్రీకారం చుట్టారు. ఉగాది,రంజాన్ పండుగల శుభసందర్భంగా పేదవారికి ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా సన్నబియ్యం అందజేసే పేదవారికి పట్టెడన్నం పెట్టాలన్న గొప్ప ఆలోచనతో సన్నబియ్యం పథకాన్ని సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. రాష్ట్రంలోని 3 కోట్ల 10 లక్షల మందికి ఆరు కిలోల సన్నబియ్యం అందజేస్తు అందుకు ఎన్ని వేల కోట్ల రూపాయలు ఖర్చయినా ప్రభుత్వం భరిస్తుంది అన్నారువర్ధన్నపేట నియోజకవర్గ వ్యాప్తంగా సుమారు 2,70,148 మంది ప్రజలకు ఆరు కిలోల చొప్పున సన్న బియ్యం అందిస్తున్నట్టు ఏ ప్రభుత్వాలున్నా ఈ సన్న బియ్యం పథకాన్ని రద్దు చేయలేరు.ఇది చరిత్రలో శాశ్వతంగా నిలిచిపోయే పథకం.పేదవారి గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోవాలన్న సంకల్పంతో ఈ పథకాన్ని ప్రారంభిస్తున్నామన్నారుపేదలు దొడ్డు బియ్యం తినలేరు. పీడీఎస్ బియ్యాన్ని మిల్లర్లు, దళారులు సైక్లింగ్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే ప్రతి పేదవారి ఇంట ప్రతిరోజూ పండుగ జరగాలన్న ఆలోచనతో, పేద వారి కడుపు నింపాలన్న లక్ష్యంతో సన్నబియ్యం పంపిణీ ప్రారంభించాం. ఈ గడ్డ మీద నుంచి ప్రారంభించిన పథకాన్ని పౌర సరఫరాల శాఖ ద్వారా పకడ్బందీగా అమలు చేసి పేదవారికి అండగా ఉంటాము అన్నారుదేశంలోనే అత్యధికంగా వడ్లను పండించిన రాష్ట్రంగా తెలంగాణ చరిత్రలో నిలిచింది. ఈసారి యాసంగిలో కూడా అత్యధికంగా దిగుబడి వచ్చే పరిస్థితి ఉంది. రైతుల శ్రమ ఎక్కడికీ పోదు. ప్రభుత్వం ఏర్పడిన 10 నెలల్లో 25 లక్షల మంది రైతులకు 21 వేల కోట్ల మేరకు రుణమాఫీ చేశాం. మొదట్లోనే 7,625 కోట్ల మేరకు రైతు భరోసా చెల్లించాం. రైతు భరోసా 10 వేల నుంచి 12 వేలకు పెంచిన గొప్ప ప్రజా ప్రభుత్వం అన్నారురైతులు పండించిన ప్రతి చివరి గింజా ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది. సన్నవడ్లు పండిస్తే 500 బోనస్ ఇస్తామని రైతులను ప్రోత్సాహకాలు అందిస్తున్న గొప్ప ప్రభుత్వం మన ప్రజా ప్రభుత్వం అన్నారుఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# ప్రశాంతంగా ముగిసిన పదవ తరగతి పరీక్షలు



నందలూరు, (జనం రిపోర్టర్) :గత నెల మార్చి 17 వ తేది నుండి ఏప్రిల్ 1 వ తేది వరకు జరిగిన పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు నందలూరు మండలం లో ప్రశాంతంగా ముగిసినట్లు నందలూరు కస్టోడియన్ మరియు నందలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పరీక్ష కేంద్రం చీఫ్ షేక్ రౌఫ్ భాష విలేకరుల సమావేశంలో తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత నెల ప్రారంభమైన పదవ తరగతి పరీక్షలు ప్రశాంత వాతావరణంలో ముగిసినట్లు తెలిపారు. మంగళవారం జరిగిన చివరి పరీక్ష కేంద్రాలను ఫ్లైయింగ్ స్క్వాడ్ అధికారులు, డిప్యూటీ విద్యాశాఖాధికారి శివప్రకాష్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. మంగళవారం నాడు చివరి పరీక్షకు మండల వ్యాప్తంగా 5 పరీక్షా కేంద్రాల్లో 670 మంది రెగ్యులర్ విద్యార్థులకు గాను 667 మంది విద్యార్థులు హాజరయ్యారనీ,ముగ్గురు గైర్హాజరైనట్లు, అదేవిధంగా సప్లిమెంటరీ పరీక్షలకు సంబంధించి ఒకరు హాజరైనట్లు తెలిపారు. మండలంలోనీ అన్ని పరీక్ష కేంద్రాలలో పరీక్షలు కట్టుదిట్టంగా నిర్వహించామని తెలిపారు.సహకరించిన ప్రతిఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో డిపార్ట్ మెంటు అధికారి దండు సుబ్బారెడ్డి,నాన్ టీచింగ్ సిబ్బంది ముస్తకీ బాష, జాకీర్ హుస్సేన్, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పరువు మళ్లీ పాయె




సిటీ ఇంచార్జ్ అనిల్ కుమార్, హైదరాబాద్, ఏప్రిల్ 1 :(జనం రిపోర్టర్) :కానీ నేటి కాలంలో రాజకీయ నాయకులు ఏమాత్రం తగ్గడం లేదు. పోటాపోటీగా విమర్శలు చేసుకుంటున్నారు. హెూ రాహెూరిగా తిట్టుకుంటున్నారు. మరీ దారుణంగా వ్యక్తిగత విషయాలను కూడా బయట పెట్టుకుంటున్నారు. దీనివల్ల రాజకీయాలు అంటేనే ఏవగింపు కలుగుతున్నది. రాజకీయ నాయకులు అంటేనే చులకన భావం ఏర్పడుతోంది. అయితే సోషల్ మీడియా వినియోగం విపరీతంగా ఉన్న నేటి రోజుల్లో.. బూతులకు కొదవలేదు. అడ్డగోలుగా మాట్లాడే మాటలకు కొదవలేదు. అందువల్లే నాయకులు తగ్గేది లేదు అన్నట్టుగా బూతులు మాట్లాడుకుంటున్నారు. గురివింద తన నలుపు తాను ఎరగదన్నట్టుగా.. ఒకరి బూతులను మరొకరు మీడియా సమావేశంలో పెట్టుకుంటూ.. తాము సుద్దపూసలమని చెప్పుకుంటున్నా. కాంగ్రెస్ పార్టీ ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో అధికారంలో ఉంది. ఆ పార్టీకి సంబంధించిన ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ విలేకరుల సమావేశం నిర్వహించారు. తమ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఇప్పటివరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై భారత రాష్ట్ర సమితి కార్య నిర్వాహక అధ్యక్షుడు ఎన్నిసార్లు బూతులు తిట్టారో.. ఎన్నిసార్లు విమర్శించారు వివరించే ప్రయత్నం చేశారు వెంకట్. అందులో భాగంగా ట్యాబ్ లో స్టోర్ చేసిన కేటీఆర్ మాటలను వీడియోల రూపంలో చూపించారు. ఆ తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడిన మాటలను కూడా మీడియా ప్రతినిధులకు బల్మూరి వెంకట్ వినిపించారు. ఇంతవరకు బాగానే ఉన్నప్పటికీ.. భారత రాష్ట్ర సమితి అనుకూల సోషల్ మీడియా విభాగం బల్మూరి వెంకట్ మాట్లాడిన మాటలలో కొన్నిటిని మాత్రమే సోషల్ మీడియాలో పోస్ట్ చేయడం మొదలుపెట్టింది. కేటీఆర్ అన్న మాటలు వినిపించబోయి.. రేవంత్ రెడ్డి మాట్లాడిన మాటల తాలూకూ వీడియోలను చూపించారని ప్రచారం చేయడం ప్రారంభించింది. నేటి సోషల్ మీడియా రోజుల్లో నిజం కంటే అబద్దానికే ప్రచారం ఎక్కువ. అబద్దానికే రీచ్ ఎక్కువ కాబట్టి అలానే జరుగుతోంది. కానీ ఇక్కడ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా విభాగం రెస్పాండ్ అయ్యే సమయంలో పే జరగాల్సిన నష్టం జరుగుతుంది. ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా విభాగాన్ని బలోపేతం చేసుకోవాలి. ఇలాంటి కౌంటర్లకు రీకౌంటర్ కూడా ఇవ్వాలి. లేకపోతే అబద్ధాలే నిజమైపోతాయి. అసత్యాలే యదార్థాలుగా మారిపోతాయి. తర్వాత గొంతు చించుకొని విలేకరుల సమావేశం నిర్వహించినా పెద్దగా ఉపయోగముండదని రాజకీయ విశ్లేషకులు వ్యాఖ్యానిస్తున్నారు. ” కేటీఆర్ చేసిన విమర్శలకు సంబంధించిన వీడియోను ముందుగా వెంకట్ మీడియా ప్రతినిధులకు చూపించారు. ఆ తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడిన మాటలను వినిపించారు. కానీ ఇక్కడ సోషల్ మీడియాలో భారత రాష్ట్ర సమితి అనుకూల ట్విట్టర్ ఐడీలలో రేవంత్ మాట్లాడిన మాటలు మాత్రమే ప్రధానంగా చూపించారు. తద్వారా కేటీఆర్ చేసిన విమర్శలకు బదులుగా రేవంత్ రెడ్డి మాట్లాడిన బూతులోనే కాంగ్రెస్ నాయకులు మీడియా ప్రతినిధుల సమక్షంలో చూపించారు. ఇప్పటికైనా రేవంత్ రెడ్డి తన వ్యవహార శైలి మార్చుకోవాలి అన్నట్టుగా ప్రచారం చేస్తున్నారు.. ఇలాంటి వాటివల్ల కాంగ్రెస్ పార్టీకి నష్టం జరుగుతుంది. అందువల్లే రీకౌంటర్ ఇవ్వకపోతే కాంగ్రెస్ పార్టీ తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని” రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారు.

# సిఏంఓ గా పదోన్నతి పొందిన ఏరియా హాస్పిటల్ డా.కిరణ్ రాజ్ కుమార్ ని సన్మానించి ఆర్జి-1 జిఎం, ఉన్నతాధికారులు....



రామగుండం(జనం రిపోర్టర్) :రామగుండం:ఏప్రిల్ 01. సింగరేణిలోని కీలకమైన పోస్ట్ సిఏంఓ, కార్పొరేట్ మెయిన్ హాస్పిటల్, కొత్తగూడెం పదోన్నతి పొందిన సందర్భంగా డా. కిరణ్ రాజ్ కుమార్ ని జిఎం కార్యాలయం నందు అర్జీ.1 జిఎం డి.లలిత్ కుమార్, ఏరియా అధికారులు వారిని ఘనంగా శాలువాతో సత్కరించి, వారికి చిరు జ్ఞాపకం అందించడం జరిగింది . సింగరేణిలోనే కీలకమైన చీఫ్ మెడికల్ ఆఫీసర్ గా పదోన్నతి పొందడం చాలా గొప్ప అవకాశం అని జిఎం తెలిపారు.అదే విధంగా డి.రమేష్ , మేనేజర్ పదోన్నతి పై వెళుతున్న సందర్భంగా వారిని కూడా సన్మానించి రిలివింగ్ అర్డర్ ఇవ్వటం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జిఎం గోపాల్ సింగ్,పిఓ చంద్ర శేఖర్, డి.జి.ఎం పర్సనల్ కిరణ్ బాబు, ఏరియా ఇంజనీరు దాసరి వెంకటేశ్వర్ రావు, ఇతర అధికారులు శివ నారాయణ, సాయి ప్రసాద్, ఆంజనేయ ప్రసాద్, జితేందర్ సింగ్,ధన లక్ష్మి బాయి,రవీందర్ రెడ్డి, బీమా, బ్రహ్మాజీ, వరప్రసాద్, లక్ష్మి రాజం, కుమార స్వామి, శ్రావణ్ కుమార్, హనుమంత రావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వం ఏర్పాటై నా అనంతరం మొదటి సారిగా రాష్ట్ర ముఖ్యమంత్రి

## నారా చంద్రబాబునాయుడు నియోజకవర్గానికి విచ్చేయనున్నారు

**నారా చంద్రబాబునాయుడు కు ఘన స్వాగతం పలుకుదాం : ఏపీ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య.**



ఎన్టీఆర్ జిల్లా, నందిగామ,ఏప్రిల్ 01(జనం రిపోర్టర్) ::నందిగామ పట్టణం కాకాని నగర్ నందు ఏపీ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ఈ నెల 5 వ తేదీన చందర్లపాడు మండలం ముప్పాళ్ల గ్రామానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నియోజకవర్గానికి విచ్చేయనున్న సందర్భంగా సమన్వయ కమిటీ మరియు ముఖ్యనేతలతో వారి కార్యాలయంలో సమావేశం నిర్వహించడం జరిగినది ఈ సందర్భంగా మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పాటై నా తరువాత మొట్టమొదటి సారిగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నియోజకవర్గానికి రావటం చాలా సంతోషం శనివారం నాడు ఉదయం ప్రభుత్వ కార్యక్రమాలలో పాల్గొంటారు పల్లెటూరులో పేద ప్రజలు సైతం పైకి రావాలని భాగస్వాములు ముందుకు వచ్చి వారికి తోచిన సహాయం చేస్తూ బంగారు కుటుంబాలు ఏర్పాటు చేయడమే ప్రభుత్వం లక్ష్యం అని ఆ దిశగా రాష్ట్రమంతటా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తుంది అని ప్రతి గ్రామములో సంపన్నులు సేవాదృక్పదంతో ముందుకురావాలని తెలియజేయారు. అలానే మధ్యాహ్నం నుంచి పార్టీ నేతలతో సమావేశం నిర్వహిస్తారని ఇందులో ముఖ్యంగా కుటుంబ సాధికారిక సారధులు భర్తీ ప్రక్రియపై, పార్టీ సంస్థాగత విషయాలపై రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మాట్లాడుతారని తెలియజేసారు. ముఖ్యనేతలు నియోజకవర్గంలోని కొన్ని విషయాలను ఏపీ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య దృష్టికి తీసుకొచ్చారు ముఖ్యంగా వేదాద్రి ఎత్తిపోతల పథకాల మరమ్మత్తులకు నిధులు మంజూరు చేస్తే చివరి ఆయకట్టు వరకు నీరు అందుతుందని,నియోజకవర్గంలోని మేట వేసిన స్కీం లను పునరుద్ధరించాలని తెలిపారు. పట్టణంలోని జీప్లస్ త్రీ ఇళ్లను లబ్ధిదారులకు అందించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. తంగిరాల సౌమ్య వారు తెలిపిన విషయాలను విని సానుకూలంగా స్పందించి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువెళ్తానని తెలియజేసారు.

# జిల్లా కలెక్టర్, ఎస్పీ లను మర్యాదపూర్వకంగా కలిసిన యల్లటూరు, అరవ శ్రీధర్





నందలూరు (జనం రిపోర్టర్) :అన్నమయ్య జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి, జిల్లా ఎస్పీ వి. విద్యాసాగర్ నాయుడు లను మంగళవారం నాడు రాజంపేట పార్లమెంట్ జనసేన పార్టీ ఇంచార్జ్ యల్లటూరు శ్రీనివాసరాజు, అలాగే రైల్వే కోడూరు నియోజక వర్గం శాసన సభ్యులు అరవ శ్రీధర్ తో కలిసి రాయచోటి లోని వారి కార్యాలయంలో కలిసి వారిని శాలువలతో సత్కరించి సన్మానించారు. అనంతరం రైల్వే కోడూరు, రాజంపేట నియోజకవర్గంలో ప్రస్తుతం ఉన్న సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరినట్లు తెలిపారు.

# ఆర్జి-1 జిఎం డి.లలిత్ కుమార్ ఆధ్వర్యంలో 2025-26 ఆర్థిక సంవత్సరమును పురస్కరించుకోని ధన లక్ష్మి దేవి పూజ...



రామగుండం(జనం రిపోర్టర్) : రామగుండం:ఏప్రిల్ 01.సింగరేణి సంస్థ ఆర్జీ-1 ఏరియా జనరల్ మేనేజర్ కార్యలయం నందు 2025-26 ఆర్థిక సంవత్సరమును పురస్కరించుకోని ఫైనాన్స్, ఎకౌంట్స్ డిపార్ట్ మెంట్ ఆధ్వర్యంలో ధన లక్ష్మి దేవి పూజను శాస్త్రోక్తముగా నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమానికి ఆర్జీ-1 ఏరియా జియం డి.లలిత్ కుమార్ హాజరయి ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించటం జరిగింది. ఈ సందర్భంగా జియం మాట్లాడుతు... 2024-25 ఆర్థిక సంవత్సరమును ముగిసి నూతన ఆర్థిక సంవత్సరము 2025-26 గణాంకాలు ఏప్రిల్ నెలలో మొదలయి, మార్చితో ముగుస్తాయని కనుక ప్రతి ఆర్థిక సంవత్సరము మొదటి రోజున ఈ విధంగా లక్ష్మి దేవి పూజ చేయడం అనావాయితిగా, లక్ష్మి దేవి కృప కటాక్షాల కొరకు సింగరేణి సంస్థ ఉత్పత్తి ఉత్పాదకథా పెంపొందించుకొని మంచి లాభాల బాటలో ముందుకెళ్ళాలని, ఫైనాన్స్, ఎకౌంట్స్ విభాగపు అధికారులందరు ప్రత్యేకంగా ఈ పూజలో పాల్గోని లక్ష్మి దేవి ఆశీస్సులు తీసుకుంటే ఈ ఆర్థిక సంవత్సరము అంతా మంచి జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జీఎం సేఫ్టీ అర్జీ రీజియన్ కె.హెచ్.ఎన్ గుప్తా, క్వాలిటీ జియం అర్జీ రీజియన్ భైధ్య, యస్.ఓ.టు జిఎం గోపాల్ సింగ్, ఏరియా ఇంజనీరు దాసరి వెంకటేశ్వర్ రావు, డిజియం ఫైనాన్స్ ధనలక్ష్మి బాయి, డిజియం పర్సనల్ కిరణ్ బాబు, అకౌంట్స్ అధికారులు క్రాంతి కుమార్, శ్రీహర్ష, రజిని ఇతర అధికారులు సాయి ప్రసాద్, రవీందర్ రెడ్డి, ఇందురి సత్యనారయణ, బీమా, రాజన్న, హనుమంత రావు, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

# డయాల్సిస్ పెషేంట్ కు భరోసా ఎన్టీఆర్ భరోసా పింఛన్



రాజవొమ్మంగి,ఏప్రిల్ 1 జనం రిపోర్టర్:డయాల్సిస్ పెషేంట్ కు భరోసాగా ఎన్టీఆర్ భరోసా పింఛన్ నిలుస్తుందని మండల టీడీపీ నాయకులు, మాజీ సొసైటీ అధ్యక్షుడు గణజాల తాతారావ్ అన్నారు.మంగళవారం మారేడుబాక పంచాయతీ ఉర్లాకులపాడు గ్రామంలో కోసూరి తమ్మారావు కిడ్నీ వ్యాధితో భాధపడుతూ డయాల్సిస్ చేయించుకుంటున్నాడు. మూడు నెలల క్రితం పింఛన్ మంజూరైయింది.అనివార్య కారణాలవల్ల పింఛన్ దారుడు తీసుకోలేదు. మూడు నెలల పింఛన్ నెలకు 10,000 చొప్పున 30000రూపాయలు తమ్మారావు కు సర్పంచ్ తొంటా ఆదిరాజు, మాజీ జడ్పీటీసీ కోసూరి బుజ్జిచిన్నాలమ్మ చేతులమీదుగా పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు గణజాల తాతారావ్,టీడీపీ బూత్ ఇంచార్జి కొచ్చా కాసులమ్మ, కోసూరి లోవవీరవెంకటరెడ్డి, వంచంగి సచివాలయ కార్యదర్శి సుమర్ల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# మారేడుబాకలో తెదేపా సభ్యత్వం కార్డులు పంపిణీ



రాజవొమ్మంగి, ఏప్రిల్ 1 జనం రిపోర్టర్: తెలుగుదేశం పార్టీ కోటి సభ్యత్వాలలో మనం ఉండడం మనందరికీ గర్వకారణమని మండల టీడీపీ నాయకులు గణజాల తాతారావ్ అన్నారు. సభ్యత్వం తీసుకున్న మారేడుబాక పంచాయతీ ఉర్లాకులపాడు గ్రామంలో గల రెండు బూత్ లకు సంబందించిన పార్టీ నాయకులకు సభ్యత్వ కార్డులు మంగళవారం మండల టీడీపీ నాయకులు గణజాల తాతారావ్ చేతులమీదుగా పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో బూత్ ఇంచార్జి కొచ్చా కాసులమ్మ, మాజీ జడ్పీటీసీ కోసూరి బుజ్జిచిన్నాలమ్మ, పార్టీ మహిళా నాయకులు రామిశెట్టి గంగ, పోలిశెట్టి సూర్యావతి, కోసూరి మల్లమ్మ, కాసులమ్మ, పార్వతి, కోసూరి సీతారత్నం, యూత్ నాయకులు కోసూరి లోవ వీరవెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కొండకల్ గ్రామం లో 'చెత్త' లో వీరన్న చెరువు పట్టించుకోని ఇరిగేషన్ అధికారులు

## దుర్వాసన మరియు పాములతో నిండిపోయిన చెరువు



రంగారెడ్డి జిల్లా ప్రతినిధి శంకర్పల్లి (జనం రిపోర్టర్) : శంకర్ పల్లి:శంకర్పల్లి మండల పరిధిలోని కొండకల్ గ్రామంలో ఉన్న వీరన్న చెరువు రోజు రోజుకు చెత్తలా మారిపోతుంది. వీరన్న చెరువు గ్రామ నడి మధ్యలో ఉండడంతో చుట్టుపక్కల ఉండే ప్రజలు చెత్తను తీసుకువచ్చి చెరువులోనే వేస్తున్నారు. అలా వేయడం వలన మంచినీరు కాస్త మురికి నీరుగా మారిపోయి చెరువు దుర్వాసనతో మరియు వివిధ రకాల పాములతో, వివిధ రకాల చెట్లు మొలకెత్తి చెరువు కనిపించకుండా మూసుకుపోయింది. చెరువులో కొంత భాగం మూసేసి గ్రామానికి ఉపయోగపడేలా మార్కెట్ యార్డ్ ను నిర్మించారు. మార్కెట్ యార్డ్ నిర్మించినా ఫలితం లేకుండా పోయింది. చెరువు చుట్టూ ఉన్న చెరువు కట్టపై గ్రామంలో పనిచేసే వివిధ పనివారికి షటర్లు ఏర్పాటు చేసారు, దాని వలన కూడా కొంత నష్టమే జరుగుతుంది. చెరువు పక్కనే ప్రజల ఇండ్లు ఉండడంతో వివిధ రకాల భయాందోళనలకు దుర్వాసనకు పాల్పడుతున్నారు. ఇదిలా ఉండగా గ్రామంలో వీరన్న చెరువు ఈ పరిస్థితికి చేరుకున్నా ఇరిగేషన్ అధికారులు ఏ ఒక్కరోజు వచ్చి తనిఖీ చేసింది లేదు. వారు పట్టించుకోకపోవడంతోనే వీరన్న చెరువుకు ఈ పరిస్థితి వచ్చింది. ఇకనైనా ఇరిగేషన్ అధికారులు తక్షణమే స్పందించి వీరన్న చెరు వు పై పనులు చేపట్టి చెరువు పునరుద్ధీకరణ చేపట్టాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# సన్న బియ్యం పంపిణీతో పేదల కళ్ళల్లో ఆనందం



చొప్పదండ,(జనం రిపోర్టర్) : తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆద్వర్యంలో పేదలకు సన్నం బియ్యం అందించే మహత్తర కార్యక్రమం నేటి నుంచి రాష్ట్రంలోని అన్ని రేషన్ షాపులలో ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న కార్యక్రమాన్ని చొప్పదండి శాసన సభ్యులు మేడిపల్లి సత్యం ఆదేశాలతో చొప్పదండి మండలంలోని అన్ని గ్రామాలతో పాటు పట్టణం కేంద్రం స్థానిక నాయకులు ప్రారంభించారు. దీనిలో భాగంగా మండల కాంగ్రెస్ నాయకులు వెదురుగట్టలోని రేషన్ షాపులలో సన్నబియ్యం పంపిణీ కార్యక్రమం ప్రారంభించి, ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత చేపడుతున్న అనేక సంక్షేమ పథకాల్లో భాగంగా పేదల కడుపు నింపే సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం చాలా గొప్పదన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ పేద బడుగు బలహీన వర్గాల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తుందని మరొక్కమారు రుజువైందనారు. ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నిజానపురం చందు,డీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి,వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మెన్ కొత్తూరి మహేష్,జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమండ్ల గంగయ్య గౌడ్,ఓల్లాల కృష్ణహరి, ముద్దం తిరుపతి గౌడ్,గుర్రం రాజేందర్ రెడ్డి,తొడేటి డేవిడ్,కనుమల్ల రాజ షేకర్, పెద్ది శ్రీనివాస్,మారం శ్రీనివాస్,చిలుక సంజీవ్, మవురాపు రాములు, దుస కైలాషపతి,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

# జీడీకే 11 గనికి మార్చి నెల నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలు 113%, డిస్పాచ్ 128% సాధించిన అన్ని విభాగాల అధికారులను కార్మికులను అభినందించిన ఆర్జీవన్ జిఎం డి.లలిత్ కుమార్....









రామగుండం(జనం రిపోర్టర్) : రామగుండం:ఏప్రిల్ 01.అర్జీ-1 ఏరియా జెనరల్ మేనేజర్ డి.లలిత్ కుమార్ జీడీకే 11 ఇంక్లైన్ గనికి విచ్చేసి, జీడీకే 11 గనికి మార్చి నెల నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలు 113%, డిస్పాచ్ 128% సాధించడం జరిగింది. సింగరేణిలోనే అన్ని గనులలో అధిక స్పెషల్ ఇన్సెంటివ్ పొందిన గని గా నిలవడం జరిగింది.జీడీకే 11 గనికి మర్చి నెల నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలు 113%, డిస్పాచ్ 128% సాధించడం జరిగింది. సింగరేణిలోనే అన్ని గనులలో అధిక స్పెషల్ ఇన్సెంటివ్ పొందిన గని గా నిలవడం, ఈ ఉత్పత్తి సాధనలో పాలు పంచుకున్నటువంటి అధికారులు, సూపర్ వైజర్లు, టెక్నీషియన్ లు, ఉద్యోగులను కార్మిక నాయకులను అభినందించారు. ఈ విందంగా ఫిబ్రవరి, మార్చి నెలలో నిర్దేశించిన లక్ష్యాలను సాధించటం ద్వార స్పెషల్ ఇన్సెంటివ్ ను పొందడమే కాకుండ, గని వారి వార్షిక లక్ష్యం సీఎం 1-3.40 ఎల్టీ గాను 3.55 ఎల్టీ అనగా 104%, సీఎం 2-3 ఎల్టీ గాను 2.23 ల్టీ అనగా 74%, ఎల్ ఎచ్ డి, ఎస్ ఇ సి -1.80 ఎల్ టి గాను 1.23 ఎల్టీ అనగా 60% గని మొత్తం 8.20 ఎల్టీ గాను 7.02 ఎల్టీ అనగా 86% ఉత్పత్తి సాధించడం గర్వకారణంగా ఉందని అభినందించడమే కాకుండా ఉద్యోగులకు మిఠాయిలను తినిపించారు.ఈ కార్యక్రమంలో జి డి కె 11 ఇంక్ లైన్ గని ఏజెంట్ సి.శ్రీనివాస్ , మేనేజర్ బి.మల్లేశం , గ్రూప్ ఇంజనీర్ బి. రాందాస్ , అరెల్లి పోశం ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ, సేఫ్టీ ఆఫీసర్ ఎం . మల్లేష్ , డి. రాకేష్ పిట్ ఇంజనీర్ , గని పిట్ సెక్రెటరీ నాయిని శంకర్ సెక్షన్ ఇంచార్జ్ లు,ఇతర అధికారుల, సూపర్ వైసర్ లు, ఉద్యోగు లు పాల్గొన్నారు.

# గుడిబండలో పశువుల సంత తిరిగి బహిరంగ వేలం పాటు

గుడిబండ (జనం రిపోర్టర్) : మండల కేంద్రంలో పశువుల సంత ప్రతి శుక్రవారం జరిగే పశువుల సంతకు రీ వేలంపాట ఈ నెల 3వ తేదీన గురువారం ఉదయం 10:30 నిమిషాలకు వేలంపాట నిర్వహిస్తున్నట్లు పంచాయతీ కార్యదర్శి ప్రకాష్ తెలిపారు.ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి ప్రకాష్ మాట్లాడుతూ 2025-26వ ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన పశువుల సంతను సర్పంచ్ కరుణాకర్ గౌడ్, ఈవోఆర్డి నాగరాజు నాయక్ ఆధ్వర్యంలో వేలం పాటును మార్చి 27న నిర్వహించామని అత్యధికంగా 67 లక్షల 2 వేల రూపాయలకు దీన్నేహట్టి గ్రామానికి చెందిన మల్లేష్ అను వ్యక్తి వేలంపాట 27వ తేదీన దక్కించుకుని గ్రామపంచాయతీ షరతుల ప్రకారం 48 గంటల వ్యవధిలో వేలంపాట మొత్తాన్ని చెల్లించలేకపోవడంతో తిరిగి వేలం పాట నిర్వహిస్తున్నట్లు తెలిపారు.అలాగే పశువుల సంతకు 6 లక్షలు, రూపాయలు చెల్లించి వేలంపాటలో వేలం పాటుదారులు గ్రామపంచాయతీకి ఎటువంటి బకాయిలు లేని వ్యక్తులు గ్రామపంచాయతీ షరతులకు లోబడి ఉండాలని ఆసక్తిగల వారు వేలంపాటదారులు పాల్గొనవచ్చని పంచాయతీ కార్యదర్శి ప్రకాష్ తెలిపారు

# సన్న బియ్యం పంపిణీ తో పేదల కళ్ళల్లో ఆనందం పురుమళ్ళ శ్రీనివాస్



చొప్పదండి,(జనం రిపోర్టర్) : కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గంలోని, దుర్శెడ్ గ్రామ%శీ%లోరేషన్ డీలర్ గాజుల కిరణ్ కుమార్ ఆహ్వానం మేరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పేదలకు సన్న బియ్యం పథకాన్ని ఉగాది పండుగను పురస్కరించుకొని కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పురుమల్ల శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో... బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సాయిని తిరుపతి, కరీంనగర్ రూరల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాంరెడ్డి రాం రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షులు బుర్ర హరీష్, గ్రామ ప్రజా ప్రతినిథులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు ప్రజలు పాల్గొన్నారు.

# మయన్మార్‌లో ఆగని మృత్యుఘోష.. 2700 దాటిన మరణాలు..!



మయన్మార్ భూకంప మృతుల సంఖ్య అంతకంతకే పెరుగుతోంది. శుక్రవారం భూకంపం సంభవించిన ప్రాంతంలో రెస్క్యూ ఆపరేషన్ ముమ్మరంగా సాగుతోంది. శిథిలాలను తొలగించినా కొద్ది మృతదేహాలు బయటప డుతున్నాయి. మయన్మార్ భూకంప మృతుల సంఖ్య అంతకంతకే పెరుగుతోంది. శు క్రవారం భూకంపం సంభవించిన ప్రాంతంలో రెస్క్యూ ఆపరేషన్ ముమ్మరంగా సాగుతోంది. శిథిలాలను తొలగించినా కొద్ది మృతదేహాలు బయటపడుతున్నాయి. ఇప్పటివరకు 2,719 మంది మృతదేహాలను వెలికితీశారు. స్థానిక మీడియా తాజాగా ఈ విషయాన్ని వెల్లడించింది. మృతుల్లో 5 ఏళ్లలోపు చిన్నారులు 50 మంది ఉన్నారని తెలిపింది. మరో 4,521 మంది గాయపడ్డారని, ఇంకో 441 మంది ఆచూకీ లభ్యం కావాల్సి ఉందని పేర్కొంది.ఇప్పటికే సైనిక పాలన, అంతర్యుద్ధాలతో మగ్గిపోతున్న మయన్మార్‌పై గత శు క్రవానం సంభవించిన భూకంపం తీవ్ర ప్రభావాన్ని చూపించింది. భారీగా ప్రాణ, ఆస్తి నష్టానికి కారణమైంది. కొన్ని ప్రభావిత ప్రాంతాలకు సహాయక బృందాలు చేరుకోవడం కూడా కష్టంగా ఉంది. దాంతో శిథిలాల కింద చిక్కుకున్న వారిని బయటికి తీసుకురావడం ఆలస్యమవుతోంది. మాండలే వీధుల్లో మృతదేహాలు కుళ్లిపోతుండటంతో దుర్గంధం వెలువడుతోంది. మండుటెండలో ఉత్త చేతులతో, చిన్నచిన్న పారలతో శిథిలాలను తొలగిస్తూ ఎవరైనా ప్రాణాలతో ఉన్నారేమో తెలుసుకునేందుకు స్థానిక ప్రజలు ప్రయత్నిస్తున్నారు.మాండలే ప్రాంతంలోనే ఓ ప్రీస్కూల్ కూలిపోవడంతో 50 మంది చిన్నారులు, ఇద్దరు టీచర్లు చనిపోయారని ఐరాస సిబ్బంది వెల్లడించారు. వివిధ దేశాల నుంచి వస్తోన్న సహాయక బృందాలు భూకంప ప్రాంతాలకు వెళ్లేందుకు ఆయా చోట్ల ప్రభుత్వ, తిరుగుబాటు దళాల మధ్య జరుగుతోన్న ఘర్షణలు అవరోధంగా మారాయి. ఈ పరిణామాల మధ్య మృతుల సంఖ్య ఎంతకు చేరుతుందోనన్న ఆందోళన వ్యక్తమవుతోంది. ప్రభావిత ప్రాంతాల్లో ఆహారం, నీరు, షెల్టర్ తక్షణమే అందాల్సిన పరిస్థితులు నెలకొన్నాయని సహాయక చర్యల్లో పాల్గొంటున్న బృందాలు పిలుపునిస్తున్నాయి.

# మరో ఏడాదిన్నరలో రూ.1,00,000 దాటనున్న తులం బంగారం ధర..!



బంగారం ధరలు అంతకంతకే పెరిగిపోతున్నాయి. దాంతో సామన్యులకు బంగారం కొనుగోలు అనేది తలకు మించిన భారంగా మారిపోతున్నది. అంతర్జాతీయ మార్కెట్‌లో రానున్న ఏడాదిన్నర కాలంలో ఔన్స్ (28.3 గ్రాముల) బంగారం ధర 3500 డాలర్లకు చేరుకునే అవకాశం ఉన్నదని భోఫా గ్లోబల్ రిసెర్చ్ సంస్థ తన నివేదికలో పేర్కొన్నది. బంగారం ధరలు అంతకంతకే పెరిగిపోతున్నాయి. దాంతో సామన్యులకు బంగారం కొనుగోలు అనేది తలకు మించిన భారంగా మారిపోతున్నది. అంతర్జాతీయ మార్కెట్‌లో రానున్న ఏడాదిన్నర కాలంలో ఔన్స్ (28.3 గ్రాముల) బంగారం ధర 3500 డాలర్లకు చేరుకునే అవకాశం ఉన్నదని భోఫా గ్లోబల్ రిసెర్చ్ సంస్థ తన నివేదికలో పేర్కొన్నది. అంటే భారత కరెన్సీలో తులం (10 గ్రాముల) బంగారం ధర రూ.1 లక్ష దాటుతుందని భోఫా గ్లోబల్ రిసెర్చ్ స్పష్టం చేసింది. అయితే 2025-26 ఆర్థిక సంవత్సరంలో నాన్ కమర్షియల్ కొనుగోళ్లు 10 శాతం పెరిగినప్పుడు మాత్రమే బంగారం ధర ఆ స్థాయికి చేరుతుందని తెలిపింది.2025లో నాన్ కమర్షియల్ కొనుగోళ్లు 1 శాతం పెరిగితే అంతర్జాతయ మార్కెట్‌లో ఔన్స్ బంగారం సగటు ధర 3000 డాలర్లకు చేరిందని బోఫా గ్లోబల్ రిసెర్చ్ తెలిపింది. బంగారం ధరలు పెరగడానికి వివిధ కారణాలను సదరు సంస్థ వెల్లడించింది. చైనాకు చెందిన ఓ ఇన్సూరెన్స్ కంపెనీ తన ఆస్తుల్లో ఒక శాతాన్ని బంగారంపై పెట్టుబడిగా పెట్టనుండటం కూడా బంగారం ధర పెంపునకు కారణమని తెలిపింది. ఆ కంపెనీ



ఆస్తుల్లో ఒక శాతం అంటే ఒక ఏడాది గోల్డ్ మార్కెట్ విలువలో 6 శాతానికి సమానమని తెలిపింది.అదేవిధంగా ప్రపంచవ్యాప్తంగా ఉన్న సెంట్రల్ బ్యాంకులు తమ పోర్ట్‌ఫోలియోలను మరింత సమర్థంగా మార్చుకోవడం కోసం ప్రస్తుతం తమ దగ్గరున్న 10 శాతం బంగారం నిల్వలను 30 శాతానికి పెంచుకోబోతున్నాయి. అదేగనుక జరిగితే బంగారం ధరలకు అమాంతం రెక్కలు రానున్నాయని బోఫా గ్లోబల్ రిసెర్చ్ పేర్కొంది. స్టాక్ మార్కెట్ల ఒడిదొడుకుల నేపథ్యంలో రిటైల్ ఇన్వెస్టర్లు బంగారంపై పెట్టుబడులు పెట్టేందుకు ఎక్కువగా మొగ్గుచూపుతుండటం కూడా ధరలు పెరగడానికి కారణమని తెలిపింది.

# రూ.పది వేలకు 24 వేల వడ్డీ.. ఇంకా అసలు చెల్లించాలని వేధింపులు.. అవమానంతో ఆత్మహత్యకు యత్నించిన మహిళ!

పిల్లాడి స్కూల్ ఫీజు కట్టాలని తెలిసిన వ్యక్తి నుంచి పది వేల రూపాయలు అప్పుగా తీసుకోవడమే పాపమైపోయింది. రూ.10వేలకు వడ్డీ మీద వడ్డీతో రెండు నెలల్లో రూ.24వేలు చెల్లించింది. అయినప్పటికీ అదంతా వడ్డీ కింద జమచేసుకున్నానని అసలు కట్టాలని వేధించాడు ఆ వడ్డీ వ్యాపారి. పిల్లాడి స్కూల్ ఫీజు కట్టాలని తెలిసిన వ్యక్తి నుంచి పది వేల రూపాయలు అప్పుగా తీసుకోవడమే పాపమైపోయింది. రూ.10వేలకు వడ్డీ మీద వడ్డీతో రెండు నెలల్లో రూ.24వేలు చెల్లించింది. అయినప్పటికీ అదంతా వడ్డీ కింద జమచేసుకున్నానని అసలు కట్టాలని వేధించాడు ఆ వడ్డీ వ్యాపారి. డబ్బులు ఎప్పుడు కడతావని నోటికొచ్చిన తిట్లు తిట్టాడు. దీంతో తన పరువు పోయిందని భావించిన మహిళ.. ఆ అవమానంతోనే ఆత్మహత్యకు యత్నించింది. ఏపీలోని చిత్తూరు నగరంలో ఈ ఘటన చోటుసుకుంది.

# హరిహర వీరమల్లు.. ఈ బాక్సాఫీస్ టార్గెట్ సాధ్యమేనా?




టాలీవుడ్‌లో అత్యంత భారీ బడ్జెట్‌తో రూపొందుతున్న చిత్రాల్లో హరిహర వీరమల్లు ఒకటి. ఈ సినిమాకు సంబంధించిన అప్‌డేట్స్ తరచుగా వైరల్ అవుతూనే ఉన్నాయి. క్రిష్ దర్శకత్వంలో మొదలైన ఈ సినిమాకు రత్నం కుమారుడు జ్యోతిక్రిష్ణ ఫినిషింగ్ టచ్ ఇస్తున్నాడు. పవన్ కళ్యాణ్ ప్రధాన పాత్రలో తెరకెక్కుతున్న ఈ సినిమా ఏకంగా ఐదేళ్లుగా నిర్మాణ దశలో ఉంది. ఈ కాలంలో సినిమా బడ్జెట్ భారీగా పెరిగిపోయిందని, నిర్మాత ఏఎమ్ రత్నం పెట్టిన పెట్టుబడులను రికవర్ చేసుకోవాలంటే ఈ చిత్రం భారీ స్థాయిలో వసూళ్లు సాధించాల్సిన అవసరం ఉందని ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి. సినిమాను మార్చి 28న రిలీజ్ చేయాలని అనుకుంటున్నారు. కానీ వర్క్ కొంత బ్యాలెన్స్ ఉండడం వల్ల ఆ సమయానికి వస్తుందో లేదో తెలియని పరిస్థితి. ఇక సినిమా నిర్మాతలకు లాభాలు రావాలంటే ఈ మూవీ కనీసం 350 కోట్ల గ్రాస్‌ను సాధించాలి. అయితే ఇది




సాధ్యమవుతుందా అన్న ప్రశ్న అభిమానులనే కాదు, సినీ వర్గాలను కూడా వెంటాడుతోంది. పవన్ కళ్యాణ్ గత రెండు సినిమాలు వకీల్ సాబ్ (2021), భీమ్లా నాయక్ (2022) ఏది కూడా కనీసం 170 కోట్లు దాటలేదు. అయితే ఈ రెండు సినిమాల బాక్సాఫీస్ రన్‌ను చూస్తే 350 కోట్ల లక్ష్యానికి ఇంకా దూరంగా ఉన్నట్టే. కానీ హరిహర వీరమల్లు మాత్రం పూర్తిగా వేరే జానర్ కావడం విశేషం. ఇప్పటి వరకు వచ్చిన అప్‌డేట్స్ ప్రకారం ఈ సినిమా పాన్ ఇండియా స్థాయిలో విడుదల చేయనున్నారు. ముఖ్యంగా హిందీ మార్కెట్‌పై ఎక్కువగా దృష్టి పెట్టినట్టు తెలుస్తోంది. అందుకు కారణం పవన్ కళ్యాణ్ తాజా పొలిటికల్ స్టెప్పులే. మహారాష్ట్ర ఎన్నికల్లో బీజేపీ తరపున ప్రచారం చేసిన పవన్, జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్నారు. ఆయన వ్యాఖ్యలు దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారాయి.

ఇదే బజ్‌ను సినిమా ప్రోమోషన్స్‌కు మలచుకోవాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నారట. హరిహర వీరమల్లు మొదటి వారం ఓపెనింగ్స్ బాగానే ఉండొచ్చు. ప్రస్తుత అంచనాల ప్రకారం ఈ చిత్రం తొలి వారం 80-120 కోట్ల గ్రాస్ రాబట్టే అవకాశం ఉంది. అయితే సక్సెస్ అయ్యేందుకు కేవలం ఓపెనింగ్స్ సరిపోవు. స్ట్రాంగ్ కంటెంట్ ప్రమోషన్, మంచి రివ్యూలు ఉండాలి. ముఖ్యంగా బాలీవుడ్ మార్కెట్‌ను టార్గెట్ చేయాలంటే సినిమా విజువల్ గ్రాండియర్, ట్రైలర్ రెస్పాన్స్, మ్యూజిక్ అన్నీ హై స్టాండర్డ్‌లో ఉండాలి. ఈ చిత్రం తొలి భాగం హిట్ అయితేనే రెండో పార్ట్‌కు అవకాశం ఉంటుంది. మరోవైపు సినిమాటిక్ లెవెల్ లో హాలీవుడ్ రేంజ్ విజువల్స్ ఉండబోతున్నాయని మేకర్స్ చెబుతున్నా, ప్రేక్షకుల నుంచి అందుకు మద్దతు లభించాలంటే పవర్‌ఫుల్ కథ ఉండాల్సిందే. సినిమా బడ్జెట్ భారీగా పెరిగిన దృష్ట్యా, సినిమా విజయవంతమైతేనే లాభాలు వస్తాయి. ఇక పవన్ కళ్యాణ్ ప్రమోషన్స్‌కు అసలు సమయం ఇవ్వరనేది అందరికి తెలిసిందే. రాజకీయంగా పవన్ ప్రజల్లో పాపులర్ అయినా, అదే హవా బాక్సాఫీస్ వసూళ్లలో చూపించగలరా? హిందీ మార్కెట్‌లో ఈ సినిమా ఏ రేంజ్ బజ్ క్రియేట్ చేస్తుందన్నది ఆసక్తికరంగా మారింది.

# చీర కట్టులో అందాల రాశి





'ఊహలు గుసగుసలాడే' సినిమాతో టాలీవుడ్‌లో హీరోయిన్‌గా పరిచయం అయిన రాశి ఖన్నా తక్కువ సమయంలోనే పలువురు యంగ్ హీరోలకు జోడీగా నటించింది. కెరీర్ ఆరంభంలో కాస్త బరువు ఎక్కువగా అనిపించిన రాశి ఖన్నా తెలుగు ప్రేక్షకుల కోసం, టాలీవుడ్‌లో ఎక్కువ సినిమాల్లో నటించే అవకాశం కోసం రాశి ఖన్నా బరువు తగ్గింది. బరువు తగ్గిన తర్వాత రాశి ఖన్నా పేరుకు తగ్గట్టు మరింత అందంగా ఉందని అభిమానులు కామెంట్స్ చేశారు. సోషల్ మీడియాలో రాశి ఖన్నా గురించి రెగ్యులర్‌గా ప్రచారం జరిగేలా ఆమె అందం ఉంటుంది అనడంలో సందేహం లేదు. ఈమధ్య కాలంలో తెలుగులో కాస్త ఆఫర్లు తగ్గడంతో తమిళ్‌లో ఈ అమ్మడు బిజీ అయ్యే ప్రయత్నాలు చేసింది. లక్కీగా ఈమధ్య తమిళ్, హిందీలో వరుసగా ఆఫర్లు దక్కుతున్నాయి. తెలుగులో ఈమె చివరగా థాంక్యూ లో నాగ చైతన్యతో కలిసి కనిపించింది. ఆ తర్వాత రాశి ఖన్నా తెలుగు వెండి తెరపై కనిపించలేదు. కానీ హిందీ, తమిళ్‌లో మాత్రం చాలానే సినిమాల్లో నటించింది. ప్రస్తుతం తెలుగులో తెలుసు కదా అనే సినిమాలో నటిస్తుంది. ఆ సినిమాతో రాశి ఖన్నా మళ్లీ టాలీవుడ్‌లో బిజీ కావాలని అభిమానులు కోరుకుంటున్నారు. సోషల్ మీడియాలో రెగ్యులర్‌గా అందాల ఆరబోత ఫోటోలను ఈ అమ్మడు షేర్ చేయడం మనం చూస్తూనే ఉంటాం తాజాగా మరోసారి రాశి ఖన్నా తన అందమైన ఫోటోలను షేర్ చేసింది. ఈసారి చీర కట్టు అందమైన ఫోటోలను షేర్ చేయడం ద్వారా అందరి దృష్టిని ఆకర్షించింది. గ్రీన్ కలర్ చీరలో స్లీవ్‌లెస్ బ్లౌజ్ ధరించి నడుము అందం చూపిస్తూ కన్నుల విందు చేసింది. ఇండస్ట్రీలో అడుగు పెట్టి పదేళ్లు దాటినా, వయసు మూడు పదులకు చేరిన రాశి ఖన్నా మాత్రం ఇంకా 20 ఏళ్ల పడుచు అమ్మాయి మాదిరిగా చాలా అందంగా ఉంది అంటూ నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. సోషల్ మీడియాలో రాశి ఖన్నా అందమైన చీర కట్టు ఫోటోలు వైరల్ అవుతున్నాయి. ఇంతటి అందంకు టాలీవుడ్‌లో ఆఫర్లు దక్కక పోవడం విడ్డూరంగా ఉందని కామెంట్స్ వస్తున్నాయి. రాశి ఖన్నా ప్రస్తుతం చేస్తున్న సినిమాల విషయానికి వస్తే హిందీలో ఒక సినిమాకు కమిట్ అయింది. తెలుగులో తెలుసు కదా సినిమాను చేస్తుంది. సిద్దు హీరోగా నటిస్తున్న తెలుసు కదా సినిమాలో ఇద్దరు హీరోయిన్స్ కనిపించనుండగా, అందులో ఒక హీరోయిన్‌గా రాశి ఖన్నా కనిపించబోతుంది. నీరజ కోన దర్శకత్వంలో రూపొందుతున్న ఈ సినిమా కొన్ని కారణాల వల్ల స్లోగా సాగుతుంది. ఈ ఏడాదిలో సినిమా విడుదల అయ్యే అవకాశాలు ఉన్నాయని తెలుస్తోంది. సిద్దు తో కలిసి నటిస్తున్న ఈ సినిమా తెలుగులో రాశి ఖన్నాను తిరిగి బిజీ చేస్తుందా అనేది చూడాలి.

# స్టార్ హీరోయిన్ మూవీ డైరెక్ట్ ఓటీటీ!

కరోనా సమయంలో చాలా సినిమాలు థియేట్రికల్ రిలీజ్ స్కిప్ చేసి ఓటీటీలో స్ట్రీమింగ్ అయ్యాయి. చిన్న హీరోల సినిమాల నుంచి పెద్ద హీరోల సినిమాల వరకు చాలా సినిమాలే ఓటీటీలో నేరుగా విడుదలైన సంగతి తెలిసిందే. అయితే గత రెండు మూడు సంవత్సరాల్లో ఓటీటీ డైరెక్ట్ రిలీజ్ అనేది తక్కువ అయింది. బాలీవుడ్ సినిమాలు ఓటీటీలో కొన్ని నేరుగా విడుదల అవుతున్నా సౌత్ సినిమాలు ముఖ్యంగా తెలుగు, తమిళ్ భాషల్లో పెద్ద స్టార్స్‌తో రూపొందిన సినిమాలు మాత్రం



ఓటీటీలో నేరుగా స్ట్రీమింగ్ కావడం లేదు. థియేట్రికల్ రిలీజ్ తర్వాత ఓటీటీలో చూసే అవకాశంను కల్పిస్తున్నారు. చాలా రోజుల తర్వాత ఒక పెద్ద స్టార్ కాస్ట్ మూవీ నేరుగా ఓటీటీ స్ట్రీమింగ్‌కి రెడీ అయింది. నయనతార, మాధవన్, సిద్దార్థ్ ముఖ్య పాత్రల్లో నటించిన తమిళ్ మూవీ 'టెస్ట్'ను ఏప్రిల్ 4న డైరెక్ట్ ఓటీటీ స్ట్రీమింగ్‌కి సిద్ధం చేస్తున్నారు. ప్రముఖ ఓటీటీ నెట్ ఫ్లిక్స్ ఈ సినిమాను స్ట్రీమింగ్ చేయబోతున్నట్లు అధికారికంగా ప్రకటన చేసింది. ఎస్ శశికాంత్ దర్శకత్వంలో రూపొందిన ఈ సినిమాపై తమిళ్ ప్రేక్షకుల్లో అంచనాలు భారీగానే ఉన్నాయి. స్పోర్ట్స్ డ్రామాగా రూపొందిన టెస్ట్ సినిమాలో నయనతార పాత్ర అత్యంత కీలకంగా ఉంటుందని, ఇది లేడీ ఓరియంటెడ్ మూవీ అంటూ చిత్ర యూనిట్ సభ్యులు చెబుతున్నారు. శశికాంత్, చక్రవర్తి రామచంద్ర సంయుక్తంగా నిర్మించిన 'టెస్ట్' సినిమా షూటింగ్ పూర్తి చేసి విడుదలకు సిద్ధం చేశారు. నయనతార గతంలో నటించిన రెండు మూడు సినిమాలు సైతం ఓటీటీ ద్వారా నేరుగా విడుదల అయిన విషయం తెల్సిందే. నయనతార సినిమాలకు ఓటీటీ లో మంచి స్పందన ఉంది. గతంలో నేరుగా ఓటీటీలో స్ట్రీమింగ్ అయిన సినిమాలతో ఓటీటీలు లబ్ది పొందాయని, అందుకే టెస్ట్ సినిమాను సైతం నేరుగా ఓటీటీ ద్వారా ప్రేక్షకుల ముందుకు తీసుకు వచ్చేందుకు నిర్ణయం తీసుకున్నారంటూ తమిళ్ సినీ వర్గాల ద్వారా సమాచారం అందుతోంది. అన్నపూరణి సినిమా తర్వాత నయనతార నుంచి రాబోతున్న లేడీ ఓరియంటెడ్ సినిమా కావడంతో పాటు నేరుగా ఓటీటీలో స్ట్రీమింగ్ కాబోతున్న సినిమా ఇదే. నెట్‌ఫ్లిక్స్ ఈమధ్య కాలంలో కంటెంకంట్ ఎంపిక చాలా జాగ్రత్తలు తీసుకుంటున్న విషయం తెల్సిందే. టెస్ట్ సినిమాకు భారీ మొత్తాన్ని ఖర్చు చేసి మరీ నెట్‌ఫ్లిక్స్ వారు కొనుగోలు చేశారని కోలీవుడ్ వర్గాల ద్వారా సమాచారం అందుతోంది. ఈమధ్య కాలంలో ఓ హీరోయిన్ ఓరియంటెడ్ సినిమాలకు దక్కని రేటు ఈ సినిమాకు దక్కిందని ఇండస్ట్రీ వర్గాల ద్వారా సమాచారం అందుతోంది. నయన్ గత చిత్రాల ఫలితం నేపథ్యంలో టెస్ట్ పై అంచనాలు భారీగా పెరిగాయి.

# రాయలసీమ రౌడీ జనార్ధన్ కథ ఏంటో..?




విజయ్ దేవరకొండ కింగ్ డమ్ సమ్మర్ రేసులో దిగబోతుండగా ఆ మూవీ తర్వాత రవి కిరణ్ కోలా డైరెక్షన్ లో సినిమా చేస్తున్నాడని తెలిసిందే. దిల్ రాజు నిర్మిస్తున్న ఈ ప్రాజెక్ట్ భారీ బడ్జెట్ తో రాబోతుందని తెలుస్తుంది. రవికిరణ్ కోలా ఈ సినిమా స్క్రిప్ట్ దశ నుంచే చాలా కాన్ఫిడెంట్ గా ఉన్నాడు. ఐతే ఈ సినిమా కథ రాయలసీమ బ్యాక్ డ్రాప్ లో ఉంటుందని తెలుస్తుంది. అంతేకాదు లేటెస్ట్ గా ఈ సినిమా టైటిల్ ని రౌడీ జనార్ధన్ గా ఫిక్స్ చేశామని దిల్ రాజు లీక్ చేశాడు. సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు సినిమా రీ రిలీజ్ ప్రెస్ మీట్ లో విజయ్ దేవరకొండ రవి కిరణ్ కోలా సినిమా టైటిల్ లీక్ చేశాడు దిల్ రాజు. ఇదివరకు టైటిల్ చెప్పామన్న ఆలోచనలో రౌడీ జనార్ధన్ టైటిల్ రివీల్ చేశాడు. ఐతే ఇలా టైటిల్స్ లీక్ చేయడం చిరంజీవి నుంచి అలవరచుకున్నారేమో కానీ టైటిల్ చెప్పేశాక ఏంటి టైటిల్ చెప్పేశానా అని అనుకోవడం దిల్ రాజు వంతు అయ్యింది. ఇదిలా ఉంటే ఈ టైటిల్ చూసి రౌడీ ఫ్యాన్స్ నిజంగానే షాక్ అవుతున్నారు. రౌడీ జనార్ధన్ విజయ్ కి పర్ఫెక్ట్ టైటిల్ అని అంటున్నారు.




అంతేకాదు రాయలసీమ లో జరిగే కథ కాబట్టి తప్పకుండా ఈ సినిమా నెక్స్ట్ లెవెల్ లో ఉంటుందని ఫిక్స్ అవుతున్నారు. విజయ్ దేవరకొండ ఫ్యాన్స్ ఒక మంచి మాసివ్ హిట్ కోసం ఎన్నో రోజులుగా ఎదురుచూస్తున్నారు. ఐతే కింగ్ డమ్ టీజర్ చూసే ఇది పక్కా ష్యూర్ షాట్ హిట్ అని డిసైడ్ అయిన విజయ్ దేవరకొండ ఫ్యాన్స్ రవి కిరణ్ సినిమా టైటిల్ రౌడీ జనార్ధన్ అనే సరికి మరింత ఎగ్జైట్ అవుతున్నారు. విజయ్ దేవరకొండని అందరు ముద్దుగా రౌడీ స్టార్, రౌడీ హీరో అనేస్తుంటారు. అతను తన ఫ్యాన్స్ ని రౌడీస్ అంటుంటాడు. సో అతను కూడా రౌడీ హీరో అనేలా భావన కలిగించాడు. ఐతే ఈమధ్య తన పేరు మీద ఎలాంటి ట్యాగ్ లైన్ లు ఉండవు ది దేవరకొండ తప్ప అంటూ చెప్పుకొచ్చిన విజయ్ దేవరకొండ రౌడీ జనార్ధన్ టైటిల్ ని ఓకే చేశాడు అంటే రౌడీ ఫ్యాన్స్ ని అలరించేందుకే అని అనుకుంటున్నారు. ఈ సినిమా మిగతా కాస్ట్ అండ్ క్రూ ఎవరన్నది తెలియాల్సి ఉంది. దిల్ రాజు ఈ మూవీపై చాలా కాన్ఫిడెంట్ గా ఉన్నారని తెలుస్తుంది. స్క్రిప్ట్ దశలోనే సినిమా హిట్ అనేలా ఉందని టాక్. మే నెల నుంచి ఈ సినిమా సెట్స్ మీదకు వెళ్లే అవకాశం ఉందని తెలుస్తుంది.

# రామ్ కొత్త ప్రయోగం.. హిట్ డైరెక్టర్‌తో మిస్టరీ థ్రిల్లర్?



టాలీవుడ్ ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని తన కెరీర్‌లో లవ్ డ్రామా, మాస్ కమర్షియల్ సినిమాలతో మంచి హిట్స్ అందుకున్న విషయం తెలిసిందే. ఇక 'ఇస్మార్ట్ శంకర్' లాంటి బ్లాక్‌బస్టర్ తర్వాత వరుసగా మాస్ సినిమాలతో ప్రయోగాలు చేశాడు. కానీ చివరి కొన్ని సినిమాలు ఆశించిన స్థాయిలో నిలవలేదు. అందుకే ఇప్పుడు కథల విషయంలో జాగ్రత్తలు తీసుకుంటున్నారని ఇండస్ట్రీలో టాక్ నడుస్తోంది. ప్రస్తుతం రామ్ మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి తో హిట్ అందుకున్న మహేష్ బాబు దర్శకత్వంలో ఒక డిఫరెంట్ లవ్ డ్రామాలో నటిస్తున్నాడు. మళ్లీ తన లవ్ ఎనర్జీ చూపించబోతున్నారు. అదే సమయంలో మరో సినిమాకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని సమాచారం. కొత్త దర్శకుడితో కాకుండా, ఇప్పటికే తన స్టైల్‌ను ప్రూవ్ చేసుకున్న టాలెంటెడ్ డైరెక్టర్ శైలేష్ కొలనుతో ఒక థ్రిల్లర్ ప్రాజెక్ట్ చేయాలని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ ఆలోచన చేస్తున్నట్లు టాక్. ఇప్పటికే శైలేష్ కొలను 'హిట్' ఫ్రాంచైజీతో మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. నాని హీరోగా 'హిట్ 3' తెరకెక్కిస్తుండగా, ఆ సినిమా తర్వాత రామ్‌తో థ్రిల్లర్ ప్రాజెక్ట్ చేయాలని సితార నిర్మాణ సంస్థ ప్రయత్నాలు చేస్తోంది. ఈ కథ పూర్తిగా కొత్తగా ఉండేలా ఉండబోతోందట. రామ్ ఇంతవరకు నటించిన సినిమాల కంటే ఇది పూర్తిగా డిఫరెంట్ జానర్‌లో ఉండబోతుందని టాలీవుడ్ వర్గాలు చెబుతున్నాయి. ఇప్పటి వరకు రామ్ ఎక్కువగా యాక్షన్, రొమాంటిక్ కథలతో వచ్చారు. కానీ కథను ప్రధానంగా నడిపించే ఓ మిస్టరీ థ్రిల్లర్‌లో నటించడమే ఆయన కొత్త ప్రయోగమని చెప్పొచ్చు. ఈ సినిమాలో కథ కీలకమైనది, పాత్రలకు బలమైన స్కోప్ ఉంటుందని ఇండస్ట్రీలో టాక్ వినిపిస్తోంది. కథకు న్యాయం చేసేందుకు శైలేష్ ఇప్పటికే ఇదివరకే స్క్రిప్ట్ మొదలుపెట్టినట్లు టాక్. ఈ ప్రాజెక్ట్ రూపం దాల్చితే, రామ్ కెరీర్‌లో ఇది ఒక డిఫరెంట్ హిట్ గా నిలవనుందనడంలో ఎలాంటి సందేహం లేదు. ప్రస్తుతం ఈ సినిమాకు సంబంధించిన అధికారిక ప్రకటన రాకపోయినా, సితార నాగవంశీ శైలేష్, రామ్ కాంబినేషన్‌ను సెటిల్ చేయడానికి చర్చలు జరుపుతున్నట్లు సమాచారం. అయితే, ఈ సినిమాపై రామ్ ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో చూడాలి. అలాగే రామ్ పోతినేని మరికొన్ని కథలపై కూడా చర్చలు జరుపుతున్నట్లు ఇటీవల కొన్ని కథనాలు వైరల్ అయ్యాయి. అందులో హరీష్ శంకర్ స్క్రిప్ట్ కూడా ఉన్నట్లు తెలుస్తోంది. అయితే దానిపై ఇంకా అఫీషియల్ క్లారిటీ రాలేదు. అలాగే దిల్ రాజు ప్రొడక్షన్ లో కూడా ఒక కొత్త దర్శకుడితో సినిమా చేయనున్నట్లు ఆ మధ్య టాక్ వచ్చింది. మరి ఈ కాంబినేషన్స్ పై రామ్ ఎప్పుడు క్లారిటీ ఇస్తారో చూడాలి.

EDITOR, PRINTER, PUBLISHER AND OWNED BY SIRASALA SURESH KUMAR, Printed at M/S MARPU PUBLICATION,# /639-1-7-15, NANDYAL ROAD, CPI COLONY, 4TH ROAD, TADIPATRI-515 411, Ananthapuramu Dist., (A.P.), PUBLISHED AT # 1/639-1-7-15, NANDYAL ROAD,CPI COLONY, 4TH ROAD,TADIPATRI-515 411,Ananthapuramu Dist.,(A.P.). Cell:9398156948,REG.RNI: APTEL/2023/86845, E-Mail:janamnews19@gmail.com